Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 151, పేజీలు - 08
బుధవారం, ఆగష్టు 23, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## ఎమ్మెల్యేలను కాదు
# కేసీఆర్‌ను చూసే ఓటు

**- సిట్టింగ్‌ల టిక్కెట్ల విషయంలో ఇదేనా కేసీఆర్ వ్యూహం.?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి తరపున పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాలో మార్పులేం లేవు. కానీ మరకలు పడిన నేతలందరికీ జాబితాలో చోటు దొరికింది. ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని ఐ ప్యాక్ టీం సర్వేలు చేసినప్పుడు పార్టీ అంతర్గత సమావేశాల్లో చెప్పుకున్నారు. యాభై మందిని మారుస్తారని లీకులు వచ్చాయి. చివరికి ఏడుగురి విషయంలోనే నిర్ణయం తీసుకున్నారు. నిజానికి ఈ ఏడుగురు కూడా తిరగబడేవారు కాదు కనీసం బలమైన వాళ్లు కాదు. వారిని మార్చినా మార్చపోయినా పోయేదేం లేదు. మరి కేసీఆర్ తీవ్ర వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేల విషయంలో ఎందుకు కఠిన నిర్ణయాలు తీసుకోలేకపోయారు.

**కేసీఆర్ ను చూసి ఓటేయాలన్న గత వ్యూహామే అమలు చేస్తున్నారా.?**

2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనుకున్న కేసీఆర్ రాజ్ భవన్ కు వెళ్లి అసంబ్లీ రద్దు లేఖ అందించి నేరుగా తెలంగాణ భవన్‌కు వచ్చారు. 105 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఇందులో ముగ్గురు సిట్టింగ్‌లకు

6లో ▶

## దక్షిణాఫ్రికాలో ప్రధాని మోదీకి
# ఘన స్వాగతం

**- హారతి పళ్లెంతో వచ్చిన బుడ్డోడు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి దక్షిణాఫ్రికాలో ఘన స్వాగతం లభించింది. దక్షిణాఫ్రికాలో ఏర్పాటు చేసిన 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి బయలుదేరిన ప్రధాని మోదీ జొహాన్నెస్‌బర్గ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ షిపోకోసా మషతిలే ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. బ్రిక్స్ సభ్య దేశాలు భవిష్యత్తులో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ఓ క్రమ పద్ధతిలో అభివృద్ధిని సమీక్షించుకోవడానికి జొహాన్నెస్‌బర్గ్‌లో తాము సమావేశం అవుతున్నామని మోదీ అన్నారు. ఎయిర్ పోర్టులో అక్కడి ప్రవాస భారతీయులు సైతం ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. ప్రవాస భారతీయులతో కరచాలనం చేస్తూ వారితో నూతనోత్సాహాన్ని నింపారు. వారిలో ఓ బుడ్డోడు ఏకంగా హారతి పళ్లెంతో కనిపించాడు.

6లో ▶

## ఢిల్లీకి చంద్రబాబు

**- హస్తినలో సీఈసీని కలవనున్న అధినేత**
**- మరో కార్యక్రమానికి కూడా హాజరు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు ఈనెల 28న ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణలో చోటు చేసుకున్న అవకతవకలపై ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ తరహాలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఓట్ల తొలగించారని

6లో ▶

# కవితపై షర్మిల ఫైర్

**- ఢిల్లీలో కాదు, రాష్ట్రంలో సీట్లు ఇచ్చే దమ్ము ఉండాలి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు చిత్తశుద్ధితో పార్టీలు కలిసి రావాలని చిలక పలుకులు పలుకుతున్న కవితమ్మా నీ చిత్తశుద్ధి ఏమైందంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో 115 సీట్లలో 7 స్థానాలు ఇచ్చిన మీకు చిత్తశుద్ధి ఉన్నట్లా అని ప్రశ్నించారు. ఆకాశం, అధికారం సగం సగం అని శ్రీరంగ నీతులు చెప్పిన మీరే 6 శాతం ఇస్తే చిత్తశుద్ధి చూపినట్లు అవుతుందా అంటూ అవాకులు చవాకులు పేల్చారు. కవితమ్మా "బీ ది చేంజ్ యూ వాంట్ టూ సీ" అంటూ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు రాష్ట్రంలో సీట్లిచ్చే దమ్ము ఉండాలి అని ప్రశ్నించారు. తెలంగాణ జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నా క్యాబినెట్ లోనూ ప్రాధాన్యత దక్కలేదని చెప్పుకొచ్చారు. లిక్కర్ బిజినెస్, రియల్ ఎస్టేట్ బిజినెస్ ల గురించి కాకుండా మీ నాన్నతో మాట్లాడి క్యాబినెట్ లో, పెద్దల సభలో, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు రిజర్వేషన్ ఇప్పించమంటూ సూచించారు. లిక్కర్ స్కాం పక్కదారి పట్టించేందుకు ఎత్తుకున్న నినాదమే



33 శాతం రిజర్వేషన్లు తప్ప మీకెక్కడిది మహిళల పట్ల చిత్తశుద్ధి అంటూ వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడుల పైన ఒక్కసారి కూడా స్పందించిన పాపాన పోలేదని వివరించారు. రాజధాని నడిబొడ్డున ఆడపడుచులపై అత్యాచారాలు

6లో ▶

# ఏపీ విభజన బిల్లుపై సుప్రీంకోర్టులో విచారణ

**- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏపీ విభజన బిల్లుపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇది ఎవరికి సంబంధించిన విషయం? అంటూ పిటిషనర్ ను ప్రశ్నించింది. ఏపీ విభజన బిల్లు చట్టబద్ధంగా పార్లమెంటులో ఆమోదం పొందలేదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ పై విచారణ కొనసాగగా కాంగ్రెస్ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వాదనలు వినిపించారు. పార్లమెంటు తలుపులు మూసివేసి, లోక్ సభ ప్రత్యక్ష ప్రసారం



నిలిపివేసి, అశాస్త్రీయ రీతిలో విభజన చేశారని వివరించారు. నాడు ఎంపీగా ఉన్న తనను కూడా సభ నుంచి బయటికి పంపించివేశారని వెల్లడించారు. సుదీర్ఘ సమయం పాటు చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయాన్ని, అరగంటలో తేల్చేశారని సుప్రీం ధర్మాసనానికి ఉండవల్లి అరుణ్ కుమార్ విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ఇది రాజకీయ సమస్య అయినప్పుడు మేమెందుకు జోక్యం చేసుకోవాలి? అని ప్రశ్నించింది. ఇది పార్లమెంటుకు సంబంధించిన విషయం ఇంతకుమించి ఈ కేసులో ఇంకేముంది? అని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ రవీంద్ర భట్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇలాంటి కేసులు చాలానే పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది. విభజన తీరును వ్యతిరేకిస్తూ ఉండవల్లి, మరో 20 మంది అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

6లో ▶

## కమ్యూనిస్టులకు కేసీఆర్ వ్యూహాలు కనువిప్పు కావాలి

**- అవకాశవాద రాజకీయాలకు గాడ్ ఫాధర్**
**- కేసీఆర్ జలక్ తో బిత్తరపోయిన కమ్యునిస్టులు**
**- కమ్యునిస్టుల దారి ఎటువైపు.?**
**- ఒంటరి పోరా లేక కాంగ్రెస్ జతకడతారా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. దాదాపు సిట్టింగ్ లకు అధిక ప్రధాన్యం ఇచ్చిన కేసీఆర్, ప్రజా మద్దతు లేని వారిని నిరభ్యంతరంగా పక్కన పెట్టేశారు. ఇక అభ్యర్థుల ప్రకటనతో చాలా విషయాలపై కేసీఆర్ క్లారిటీ ఇస్తు ముఖ్యంగా పొత్తు విషయంలో పూర్తి స్పష్టత నిచ్చారు. ఎప్పటి లాగే ఏంఐఏం తో పొత్తు ఉంటుందని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని చెప్పుకొచ్చారు. అయితే వామపక్షాల గురించి మాత్రం ఎలాంటి ప్రకటన చేయక పోవడం గమనార్హం. సీట్ల కేటాయింపులో కూడా వామపక్షాల ప్రస్తావనే లేదు. దీన్ని బట్టి చూస్తే వామపక్షాలతో

6లో ▶

# గన్నవరం నడిబొడ్డున శపథం

**- లోకేష్ ఊర మాస్ వార్నింగ్**

**గన్నవరం (ప్రశ్న న్యూస్)** సీఎం నివాసం ఉండే తాడేపల్లి ప్యాలెస్‌లోకి ఓ పులిని వదిలి, ముఖ్యమంత్రి జగన్ చేతికి కర్ర ఇవ్వాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇటీవల తిరుమల మెట్ల గుండా వెళ్లే భక్తులకు కర్ర ఇచ్చి పంపిస్తుండడంపై నారా లోకేశ్ ఈ మేరకు స్పందించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గన్నవరంలో టీడీపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. తన యువగళం పాదయాత్ర సజావుగా సాగనిస్తే పాదయాత్ర అని, లేదంటే దండయాత్రే అవుతుందని నారా లోకేశ్ హెచ్చరించారు. యువగళం ప్రారంభమైనప్పటి నుంచి వైఎస్ఆర్ సీపీకి భయం పట్టుకుందని, తాను పాదయాత్ర చేస్తుంటే జగన్‌కు కాళ్లు నొప్పిపెడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. "చిత్తూరు చిందేసింది, అనంతపురం అదిరిపోయింది, కర్నూలు కదం తొక్కింది, కడప కేక పుట్టింది, నెల్లూరు నాటు దెబ్బ సూపర్, ప్రకాశంలో జన సునామి, గుంటూరు గర్జించింది, ఇప్పుడు కృష్ణా జనసంద్రంగా మారిపోయింది. ఈ జన సంద్రంలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం. ఉద్యమాల వాడ బెజవాడ. అందరినీ చల్లగా చూసే దుర్గమ్మ ఆలయం ఉన్న పుణ్యభూమి కృష్ణా జిల్లా. మేరిమాత కొలువైన కొండ గుణదల. పాడిపంటలు, సిరులు అందించిన కృష్ణమ్మ పారే నేల కృష్ణా జిల్లా. ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా తయారు



చేసిన పింగళి వెంకయ్య ఈ భూమి పై పుట్టారు.

**ఆ పిరికోడిని ఎక్కడా చూడలేదు**

"యువగళం, మనగళం, ప్రజాబలం. జగన్ పిరికోడు, జగన్ అంత పిరికోడిని నేను ఎక్కడా చూడలేదు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు మనం అడ్డుకోలేదు. సెక్యూరిటీ పెంచి

6లో ▶

# ప్రతిపక్షాలపై హరీష్ ఫైర్

**- కాంగ్రెస్ పార్టీ సీట్లను అమ్ముకుంటుంది**
**- బీజేపీకి క్యాడర్ లేదని వ్యాఖ్య**



మెదక్ (ప్రశ్న న్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే తనకు సిద్ధిపేట టికెట్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గంలో

6లో ▶

# ఓటు ఎవరికేసిన నేనే గెలుస్తా

**- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కీలక వ్యాఖ్యలు**
**- ఎవరికి ఓటేసినా తానే గెలుస్తానంటూ ధీమా**
**- ఎంపీ అర్వింద్ వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ**



6లో ▶




## టిక్కెట్టు దక్కని వారి చూపు
# పక్క పార్టీల వైపు

**- భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్న అసమ్మతివాధులు**
**- టికెట్ల అసమ్మతి బీఅర్ఎస్ పార్టీ కొంప ముంచనున్నాయా**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాభిత విడుదలకాగానే అసమ్మతి జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసి పడుచున్నాయి. టిక్కెట్టు దక్కని నాయకులు తమ భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపధ్యంలోనే కొందరు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. మొదటి నుండి పార్టీ పట్ల విధేయతగా ఉంటున్న తమకు కాకుండా తమ ప్రత్యర్థులకు టిక్కెట్లు దక్కడంపై దిక్కర స్వరం పెంచనున్నారని సమాచారం. సీఎం కేసీఆర్ ఈ నెల 21న

6లో ▶

# అద్భుత దృశ్యం.. పిల్లలతో వీక్షణం

**- తెలంగాణలో అన్ని విద్యాసంస్థల్లో లైవ్ టెలికాస్ట్**
**- అద్భుత దృశ్యాన్ని విద్యార్థులకు చూపించాలని సర్కారు నిర్ణయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చంద్రుడి నిగూఢ రహస్యాలు తెలుసుకునేందుకు జరుగుతున్న చంద్రయాన్-3 ప్రయోగంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రష్యా ప్రయోగించిన లూనా 25 విఫలం కావడం, చంద్రయాన్ 2 వైఫల్యం తర్వాత ఇస్రో చేస్తున్న మరో ప్రయోగం చంద్రయాన్ 3 కావడంతో దీనిపై ఆసక్తి మరింత పెరుగుతోంది. దీంతో దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న




6లో ▶

# ఎన్నికల సీజన్ టూరిస్టులు వస్తారు జాగ్రత్త...!!

- రాబోయే రోజులు కాంగ్రెస్ వే
- ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం.
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఎన్నికల టైమ్ లో టూరిస్ట్ లొస్తారు జాగ్రత్త అంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజలకు సూచించారు. జూలురుపాడులో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలతోనే తాను మమేకమై ఉన్నానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. కానీ అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రజలు ఎలా ఉన్నారు, వారి సాధక బాధలు ఎంటని తెలుసుకునే కనీస ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి వస్తారని, ఎవరు మనవాళ్లు, ఎవరు పరాయివాళ్లనేది ప్రజలు గుర్తించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు, రూ.500కే వంటగ్యాస్, ఏడాదిలోనే రెండు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం, గిరిజనులకు పోడు పట్టాలు, రైతు సోదరులకు 2 లక్షల రుణమాఫీ, 4వేల పెన్షన్, సౌకర్యం తదితర హామీలన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ జిమ్మిక్కులు ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేరని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు మంచి కాలం రావడానికి కేవలం 3 నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బాణోత్ విజయబాయి, సొసైటీ ఛైర్మన్ లేళ్ల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్, పాలెపు భద్రయ్య, భూక్యా అమ్మ, మద్దిశెట్టి వంశీ, బొడ్డు కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, ముత్తినేని రామయ్య, లేళ్ల గోపాల రెడ్డి, పప్పుల నరసింహారావు, బాణోత్ హరి, బాణోత్ ప్రసాద్, స్వర్ణ శేషయ్య, నర్వనేని పుల్లారావు, మర్రి నరసింహారావు, శీలంశెట్టి భూపతిరావు, కళ్యాణపు నరేష్, దుద్దుకూరి సుమంత్, ఉసికెల వెంకటశ్వర్లు, వందనం సత్యనారాయణరావు, అల్లాడి లింగారావు, భూక్య అనిల్, ఆంగోత్రి శ్రీనివాసరావు, భూక్యా బిక్ష, రావూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి అందజేత



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని పోచి నవీన్ కుమార్ 2 కిడ్నీలను కోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారికి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం భౌరంపేట్ కౌన్సిలర్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ల దృష్టికి తీసుకువెళ్ళగా వారు వెంటనే స్పందించి ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3 లక్షల ఎల్.ఓ.సిని మంజూరు చేయించారు. ఆ చెక్కును మంగళవారం భౌరంపేట్ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకులు నవీన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, 16వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె శేఖర్, చింత వెంకట్, గడిల బాబు, మల్లారెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, సునీల్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కేఎస్సార్ శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి మరోసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్‌ను ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్‌ను ఆయన నివాసం వద్ద కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్, ఎన్.ఎం.సీ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.ఎం.సీ 5వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, భౌరంపేట్ నాయకులు మన్నె శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులను అడ్డుకున్న ఎక్లాస్ పూర్ దళిత భూనిర్వాసితులు



మంథని( ప్రశ్న న్యూస్ )గతంలో ప్రభుత్వం రెండు గుంటల నర ఇళ్ల స్థలం మంజూరు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం మాభూములు లాక్కొని 75 గజాలు ఇచ్చి అన్యాయం చేస్తున్నారని భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తంచేశారు . భూమి వద్ద లబ్ధిదారులు ఆందోళన చేశారు. సర్వేలను అడ్డుకొని నినాదాలు చేశారు. మా భూములు మాకే కావాలని నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. మంథని ఎమ్మార్వో వచ్చి వివరాలను తెలుసుకొని భూములను పరిశీలించి కొత్తవారికి ప్రభుత్వం పట్టాలు వచ్చినాయని చెప్పారు. దాంతో ఎమ్మార్వోతో బాధితులు కొత్తవారికి వేరే చోట ఇవ్వాలని కోరారు. మాకు మాత్రం మా భూమి కావాలని పట్టుబట్టడంతో వారి మాటలు విన్న మంథని ఎమ్మార్వో తిరిగి వెళ్ళిపోయారు.

# పేదల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్య తరగతి కుటుంబాలకు అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. పేదలు నివసిస్తున్న ప్రాంతంలో ఆస్తి హక్కులను కల్పించడానికి జీఓ నెంబర్ 58,59 ద్వారా అవకాశం కల్పించి కూకట్పల్లి మండలంలో కూకట్పల్లి డివిజన్ పరిధిలోని లోని పాపిరెడ్డినగర్ కాలనీలో దరఖాస్తు చేసుకున్న వారికి జీఓ నెంబర్ 58, 59 ద్వారా యజమాని హక్కులను కలిపిస్తూ అర్హులైన 6 మంది లబ్ధిదారులకు రాజమణి హక్కు పత్రాలను ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు జీఓ నెంబర్ 58 ప్రకారం వారికి రెగ్యులరైజ్ చేసి జీవితంపై భరోసా కల్పించిన గొప్ప మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా 59 జి.ఓ కింద ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సైతం పొందారన్నారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న స్థల వివాదాలు సమస్యలో పేద మధ్య తరగతి కుటుంబాలు నివసిస్తున్న స్థలాలకు కూడా యాజమాన్య హక్కు లేకపోవడం ద్వారా పడుతున్న ఇబ్బందులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ముఖ్య మంత్రి ఒక గొప్ప అవకాశం కలిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరుకు తెలంగాణ ప్రజల జీవన విధానంలో మెరుగైన జీవనాన్ని అందించడానికి చేపడుతున్న పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు ధర్మారావు, చెర్ల రామకృష్ణా రెడ్డి, కనకా రెడ్డి, తడకల రాజిరెడ్డి, ప్రేమకుమార్, తాటి కిరణ, ముత్యం వెంకటరెడ్డి , మహేందర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , చంద్రయ్య, నరసింహ శ్యామలరావు , కనకయ్య , బాల నరసింహ ,వెంకట్ రెడ్డి విజయ్, లోకేష్ రావు, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాయన్న కూతురికి టికెట్ కన్ఫంతో ప్రముఖుల తాకిడి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నిన్న సిఎం కేసిఆర్ రేపు జర గబోయే ఎన్నికల అభ్యర్థులు నూట పదిహేను మంది జాబితాను విడుదల చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న అకాల మరణంతో ఆ సీటు కూతురు లాస్యనందిత కి కేటాయించిన్నట్లు సాంకేతిక మాధ్యమాల్లో రావడంతో కంటోన్మెంట్లో బిఆరెఎస్ పార్టీ శ్రేణులు కేరింతలతో జై సిఎం కేసిఆర్ అంటూ, స్వీట్లు పంచుకున్నారు, బాణాసంచికాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో నిన్నప్రముఖులు బిఆరెఎస్ అభ్యర్థి లాస్యనందిత ని కలిసి అభినందనలు తెలిపారు. అలాగే కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బోయిన్పల్లి మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్(దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు)కూడా మేడం లాసనందితని కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్నక్యాంపు కార్యాలయం వద్ద అభిమానులు, కాలనీ అసోసియేషన్ పెద్దలు, బస్తీ వాసులు,బిఆరెఎస్ సినియర్ నాయకులు,కార్యకర్తల కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్, మార్కెట్ సభ్యులు భాస్కర్ ముదిరాజ్,సదానంద్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కన్స్ట్రక్షన్స్ కు వ్యతిరేకంగా కార్మికుల ఆందోళన

- బకాయి పడ్డ బిల్లులు అడిగేందుకు వచ్చిన వారిపై బౌన్సర్లతో దాడి
- ఆదిత్య కన్స్ట్రక్షన్ కు వ్యతిరేకంగా పెద్దపెట్టను నినాదాలు
- ఆదిత్య కన్స్ట్రక్షన్స్ ముందు సాయి తిరుమల కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు,వలస కార్మికుల బైఠాయింపు




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో భారీ నిర్మాణ సంస్థ ఆదిత్య కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కన్స్ట్రక్షన్ వద్ద సాయి తిరుమల కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు,వలస కార్మికులు మంగళవారం ఆందోళనకు దిగారు.

ఆదిత్య కన్స్ట్రక్షన్స్ కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాయి తిరుమల కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం, వలస కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన తమకు బకాయి పడ్డ బిల్లులు అడిగేందుకు వచ్చిన తమపై భౌన్సర్లను పెట్టి దాడి చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆదిత్య కన్స్ట్రక్షన్స్ లో సుమారు రూ. 50 కోట్ల మీద పెట్టుబడి పెట్టి నిర్మాణాలు చేపట్టామన్నారు. ఎంతో కష్టపడి ప్రాజెక్టు కొనసాగించామని తీరా కన్స్ట్రక్షన్స్ పూర్తయ్యే దశకు వచ్చిన క్రమంలో తమకు బకాయి పడ్డ బిల్లులు ఇవ్వలేదని వాపోయారు.

కనీసం కన్స్ట్రక్షన్స్ ఏరియాలోకి కూడా అడుగుపెట్టనివ్వకుండా బౌన్సర్లతో తమపై దాడులు చేస్తున్నారని సాయి తిరుమల కన్స్ట్రక్షన్స్ కంపెనీ యాజమాన్యం,కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇక్కడ పెట్టుబడులు పెట్టామని, నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకున్న సమయంలో తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

నిర్మాణ విషయంలో ఆదిత్య కన్స్ట్రక్షన్స్ పై కోర్టులో కేసులు ఉన్నాయన్న విషయం తమకు చెప్పలేదని, కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టాక తమను ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం కూలీలకు డబ్బులు ఇచ్చే పరిస్థితి కూడా లేదని తమకు తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వలస కార్మిక కూలీలు, సాయి తిరుమల కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులు తక్షణమే పరిష్కరించాలి

- చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి
- జి ఎచ్ ఏం సి ఈఈ శ్రీకాంతిని తో సమిక్ష సమావేశం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ డివిజన్ పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో చందానగర్ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులపై జి ఎచ్ ఏం సి ఇంజనీరింగ్ అధికారులతో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి సమిక్ష సమావేశం నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ రోడ్డులోని కల్వర్టు పనులు, తారనగర్, ఇంద్రనగర్ స్మశాన వాటిక పనులను వేమన కాలని లోనీ ఎస్ టిపి పనులను వేంటనే పుర్తి చేయాలని ఈఈ శ్రీకాంతిని విజ్ఞప్తి చేశారు. గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అదే విధంగా కాలనిలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరికెపుడి గాంధీ ఆధ్వర్యంలో ఎక్కడ లేని విధంగా చందానగర్ డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

## 78వ రోజు గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.
- దళిత బంధు బీసీ బందు అంటూ మోసం చేసే ప్రభుత్వాన్ని బొంద పెట్టే రోజులు దగ్గరలో పడ్డాయి.
- అభివృద్ధి ఊసే లేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గడిచిన తొమ్మిది సంవత్సరాలు కల్లిబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేశారు తప్ప గ్రామాలను ఏమాత్రం పట్టించుకోలేదు నేషనల్ హైవేకి ఆనుకుని ఉన్న గంగారం గ్రామంలో అభివృద్ధి మాట దేవుడెరుగు చెత్త చెదారం, వీధిలైట్లు లేక ,సరైన రోడ్లు లేక అవస్థలు పడుతూ నరకయాదన అనుభవిస్తున్నారని పాదయాత్ర అనంతరం రవి కుమార్ యాదవ తెలియజేశారు. 78వ రోజు గడప గడపకు బిజెపి కార్యక్రమం లో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ గంగారంలో పాదయాత్ర చేశారు. ఏ ఇంటికి వెళ్లిన పింఛన్ కొరత, రేషన్ కార్డు కొరత, డబల్ బెడ్ రూమ్ కొరత , నిరుద్యో కొరత , ఇలా ఎన్నో సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలుపుతూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారం రాగానే యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాల్ యాదవ్, రాజేష్, కౌశిక్, రాజు, మహేష్ బాబు, అశోక్, నందు, నరసింహ ముదిరాజ్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రాజేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్, మహేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

జగిత్యాల్ (ప్రశ్న న్యూస్ )కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ముసాయిదా ఓటర్ల జాబితాను జగిత్యాల జిల్లాలో సోమవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 659461 మంది ఓటర్లు ఉండగా అందులో 227521 మంది ఓటర్లు కోరుట్ల నియోజకవర్గంలో ఉన్నారు. 227521మంది ఓటర్లు జగిత్యాల నియోజకవర్గం లో ఉండగా ధర్మపురి నియోజకవర్గంలో 214109 మంది ఓటర్లు ఉన్నారు జగిత్యాల జిల్లాలో కొత్త ఓటర్ల సంఖ్య 11411 గా తేలింది. 18 ఏళ్లు నిండిన అర్హులైన వారు ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని విస్తృత ప్రచారం చేశారు. ఇంకా ఎవరైనా అర్హులైన ఓటర్లు పేరు నమోదు చేసుకొని యెడల అభ్యంతరాలు ఉంటే గడువులోగా తెలుపాలన్నారు.

# సంపాదకీయం

## దిగుమతి సుంకాలు తగ్గితే టాపే

2022?23లో వర్తకపు సరుకుల ఎగు మతులు 45,000 కోట్ల డాలర్లకు చేరడంతో విదేశీ వ్యాపారం పరిస్థితి కొంత మెరుగైనట్లు కనిపించింది. కానీ ఈ రికార్డు స్థాయి వ్యాపారం కోవిడ్ తదనంతరం అకస్మాత్తుగా పెరిగిన డిమాండ్ వల్లనే అని తేలింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో వ్యాపారం మళ్లీ తగ్గి పోయింది. జూన్ నెలలో ఎగుమతులు 22 శాతం తగ్గిపోయినట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మంద గమనానికి, అధిక ద్రవ్యోల్బణం, కఠినమైన ద్రవ్య విధానాలకు ఇది నిదర్శనం.జూన్ నెలలో దేశ ఎగుమతులు 22 శాతం తగ్గిపోయినట్టు తాజా నివేదికలు చెబుతున్నాయి. గూడ్స్ మార్కెట్లో భారత్ వాటా 2 శాతమే. ఐర్లాండ్ లాంటి చిన్న దేశాల కంటే ఇది తక్కువ. చైనా వాటా ఏకంగా 12.5 శాతం. ప్రపంచంలోని ఏ దేశానికైనా ఇది అత్యధికం. దేశంలోని చాలా పరిశ్రమలు స్థానిక అవసరాలు తీరి వస్తువులు అదనంగా ఉన్నప్పుడు మాత్రమే ఎగుమతుల గురించి ఆలోచిస్తున్నాయి. సహజ సిద్ధంగా ఎగుమతులకు మొగ్గు చూపడం లేదు. దేశం ఏదో ఒక భారీ ప్రాంతీయ వ్యాపార గ్రూపులో భాగంగా లేకపోవడం ఎగుమతులు పెరగకపోవడానికి మరో కారణం. అయితే ఐటీ, వ్యాపార సేవల విషయంలో మాత్రం చాలా మెరుగ్గా ఉన్నాం. ఇది సానుకూలాంశం.విదేశాలతో వ్యాపారం చేయడం భారత్‌కు చాలా పాతవిద్య. ఆర్థిక వ్యవస్థ గణనీయంగా, వేగంగా క్షీణించిన వలస పాలకుల ఏలుబడిలోనూ చైనా సహా ఇతర ఇరుగు పొరుగు దేశాలతో విదేశీ వ్యాపారాన్ని కొనసాగించిన ఘనత మనది. అయితే శతాబ్దాల విదేశీ వ్యాపార అనుభవమున్నప్పటికీ పలు దశాబ్దాలుగా విదేశీ వ్యాపారం దేశ ఆర్థిక వ్యవస్థలో అతి బలహీనమైన లంకెలా మిగిలిపోయింది.అయితే ఇక్కడ ఓ సానుకూల అంశం లేకపోలేదు. సేవల ఎగు మతులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. ఈ విషయంలో భారత వాణిజ్యం ప్రతికూల పరిస్థితులను కాదని ముందుకు సాగుతున్నది. సమీప భవిష్యత్తులోనే కాకుండా దీర్ఘకాలంలోనూ ఇదే ధోరణి కొనసాగవచ్చు. సేవల రంగంలో భారత్ భాగస్వామ్యం రికార్డు స్థాయిలో 4.9 శాతానికి చేరుకున్నట్లు మోర్గన్ స్టాన్లీ ఇటీవల విడుదల చేసిన ఓ నివేదిక తెలియజేయడం చెప్పుకోవాల్సిన అంశం. ఇది ప్రధానంగా ఐటీ సేవల (46 శాతం) వల్లనే. దీంతోపాటు వ్యాపార సేవలు కూడా 24 శాతంతో తమదైన ముద్ర వేశాయి. సేవల విషయంలో పరిస్థితి ఇలా ఉంటే, వస్తువుల విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నం. వస్తువుల ఎగుమతులు అమెరికా, యూరప్ వంటి మార్కెట్ల డిమాండ్లపై అధికంగా ఆధారపడి ఉన్నాయి. గూడ్స్ మార్కెట్లో భారత్ వాటా కేవలం రెండు శాతం మాత్రమే. ఐర్లాండ్ లాంటి చిన్న దేశాల కంటే ఇది తక్కువ. మన పొరుగునే ఉన్న చైనా వాటా ఏకంగా 12.5 శాతం. ఒక దేశానికి సంబంధించి ప్రపంచంలోనే ఇది ఎక్కువ.దేశంలో చెప్పుకోదగ్గ స్థాయిలో పరిశ్రమలు ఉన్నాయి. అంటే అంతర్జాతీయ వాణిజ్యంలో మన పాత్ర పెంచుకునేందుకు అవకాశం ఉంది. అయితే ఎగుమతుల విషయంలో వెనుకబడి ఉండేందుకు కారణాలేమిటి? మొదటిది... దేశీ మార్కెట్ ఒకటి లేకపోవడం. దేశీ మార్కెట్ ఒకటి ఉండి ఉంటే స్థానిక చిన్న, మధ్యతరహా పారిశ్రామిక వేత్తలు ఇక్కడ వ్యాపారం చేసుకునేందుకు వీలు ఏర్పడుతుంది. వ్యయ ప్రయాసలకు ఓర్చి విదేశీ మార్కెట్లను వెతుక్కునే శ్రమ తగ్గుతుంది. దేశంలో కొన్ని పరిశ్రమలు కేవలం ఎగుమతులపైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నాయి. వీటిల్లో కొన్ని సంప్రదాయ రంగాలకు చెందినవీ ఉన్నాయి. రెడీమేడ్ గార్మెంట్స్, హస్తకళలు, జ్యువెలరీ, రంగురాళ్లు వంటివి. వీటితోపాటు ఫార్మా, ఇంజినీరింగ్ వస్తువులు, రిఫైన్డ్ నూనె ఉత్పత్తులు కూడా పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్న విషయం తెలిసిందే.అయినప్పటికీ చాలా పరిశ్రమలు స్థానికంగా మార్కెట్ అవస రాలు తీరి వస్తువులు అదనంగా ఉన్నప్పుడు మాత్రమే ఎగుమతుల గురించి ఆలోచిస్తున్నాయి. ఇంకోలా చెప్పాలంటే స్థానిక పరిశ్రమలు సహజ సిద్ధంగా ఎగుమతులకు మొగ్గు చూపడం లేదన్నమాట. ఎగుమతులు పెరగకపోవడానికి రెండో లోపం... దేశం ఏదో ఒక భారీ ప్రాంతీయ వ్యాపార గ్రూపులో భాగంగా లేకపోవడం. ప్రపంచ వాణిజ్య సంస్థపై మనం చాలాకాలం ఆశలు పెట్టుకున్నాం.

ఎదుగు తున్న మార్కెట్లకు కొన్ని లాభాలు అందిస్తుందని ఆశపడ్డాం. ఈ క్రమంలో ప్రాంతీయ లేదా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు చేసుకునే సమయం కాస్తా మాయమైపోయింది. పదకొండు మంది సభ్యులున్న 'కాంప్రహెన్సివ్ అండ్ ప్రోగ్రెసివ్ అగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్' (సీపీటీపీపీ). ఈ వ్యాపార వర్గంలో చేరి ఉంటే దేశ విదేశీ వ్యాపారం, ఎగుమతులు పెరిగేందుకు తగిన సహకారం లభించి ఉండేది. ఇప్పటికీ సమయం మించిపోలేదు. ఆస్ట్రేలియా, జపాన్, మలేసియాలు భాగస్వాములుగా ఉండి... అతి జాగ్రత్తగా చైనా లేకుండా చేసుకున్న వ్యాపార వర్గంలో చేరేందుకు భారత్ ప్రయత్నించాలి.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల విషయానికి వస్తే... యూరోపి యన్ యూనియన్‌తో చేసుకున్న ఒప్పందం పదేళ్లుగా అమల్లో లేకుండా పోయింది. భారత్‌కున్న అతి పెద్ద వాణిజ్య భాగస్వాముల్లో ఒకటైన ఈ ప్రాంతంతోనూ వాణిజ్య ఒప్పందం విషయమై ఇటీవలే చర్చలు మొదలయ్యాయి. అదృష్టవశాత్తూ దేశంలోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో భాగం కావడం దేశ హితం కోసమే అన్న భావన ప్రబలుతోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియాలతో ఇలాంటి ఒప్పందాలు ఇటీవలే కుదరడం గమనార్హం. గల్ఫ్ కో?ఆపరేషన్ కౌన్సిల్, యునైటెడ్ కింగ్‌డమ్‌లతోనూ ఇదే తరహా ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు వేగవంతమయ్యాయి. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకోవడం ఏడేళ్లుగా స్తబ్ధుగా ఉంది. ఒప్పందం చేసు కోవడంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించుకునేందుకు చర్చలు ఒక్కటే మార్గమని ఇటీవలే గుర్తించి ఆ దిశగా ముందుకు కదులుతూండటం హర్షించదగ్గ విషయం. పర్యావరణం, లేబర్, డిజిటల్ వాణిజ్యం వంటి వాణిజ్యేతర అంశాలను కూడా ఇప్పుడు చర్చి స్తున్నారు. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరితే చాలా లాభాలుంటాయి. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్ వంటి హైటెక్ దేశాల్లో మన దేశానికి చెందిన నిపుణులు పనిచేయడం సులువు అవుతుంది. ఎగుమతులు మరింత జోరు అందుకునేందుకు ఉన్న ఇంకో అవరోధం ఇటీవలి కాలంలో పెరిగిపోయిన రక్షణాత్మక ధోరణులు.

దిగుమతులకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాల్సిన సమయం ఆసన్నమైంది. విదేశీ తయారీదారుల నుంచి ఎదురయ్యే పోటీని తట్టుకునేందుకు భారతీయులు ఇప్పుడు సిద్ధంగానే ఉన్నారు. స్థానికంగా పారిశ్రామిక రంగానికి సహాయం అవసరమని అనుకుంటే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల వంటివి ఉండనే ఉన్నాయి. దిగుమతి చేసుకునే వస్తువులు మరింత ఖరీదు చేయడం కంటే దేశీ తయారీ రంగం ఊపందుకునేందుకు ఈ ప్రోత్సాహకాలు సరిపోతాయి.ఆత్మ నిర్భర్ భారత్ విధానం కూడా గతంలోని ఇంపోర్ట్ సబ్‌స్టిట్యూషన్(దిగుమతికి ప్రత్యామ్నాయం) విధానాన్ని గుర్తు చేస్తోంది.

లైసెన్స్ రాజ్ కాలంలో ఇది చాలా ప్రధానమైందన్నది తెలిసిందే. దేశంలో ఇప్పటికే దిగుమతి సుంకాలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం అవి చైనా, ఆగ్నేయాసియా దేశాల సుంకాలకు రెట్టింపు స్థాయిలో ఉండటం గమనార్హం. ఈ పరిస్థితి మారితేనే భారత్ అంతర్జాతీయ వాణిజ్య విపణిలో కీలక పాత్ర పోషించగలుగుతుంది.

# ఆయన కలమే ఒక బలం



కష్టజీవుల వెతలకు ప్రతిబింబం లాంటివాడు కవి అయితే, సమస్త రంగాల ప్రజల జీవనరీతులకు ప్రతీక లాంటి వారు జర్నలిస్టు జర్నలిస్టులని ప్రతిపక్ష పాత్ర, నిజాయితీ, నిర్వతి జర్నలిస్టులకు కవచకుండలాలు వంటివి. ఇలాంటి అర్హతలన్నీ సంపూర్ణంగా గల జర్నలిస్టు తెలంగాణ మట్టి బిడ్డ షోయబుల్లాఖాన్. "తరతరాల బూజు నిజాం రాజు అని దారం కృష్ణామాచార్యుల వారన్నారు. ఆ సవాయి చేసే ప్రతి ప్రజాకంటక పనిని లోకానికి ఎలుగెత్తి తన వార్తల రూపంలో దాటి చెప్పిన వారు షోయబుల్లా ఖాన్,

**ప్రజాపక్షమేనని నిరూపించుకున్నారు. చరిత్రలో నిలబడ్డారు. తాము షోయబ్ వారసులమని లోకానికి చాటి చెప్పారు.**

సోయబుల్లాఖాన్ గొప్ప దేశ భక్తుడు. "తన ప్రాంత విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన అంతం కోసం కంకణం క ట్టుకుని పనిచేసిన వాడు. అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గుర్తు చేసు కుంటూనే ఉంటుంది. పోరాటాల ఖిల్లా ఖ మ్మం జిల్లాలో 1020లో జన్మించిన పోయబు ల్లాఖాన్ 1948 ఆగష్టు 22న నిజాం సెండి. పోషించిన రజాకార్ల ముఠానాయకుడు ఖా సీం రజ్వీ చేతిలో దారుణ హత్యకు గురయ్యా రు. ఏటా ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ సమాజం గుర్తుచేసుకుంటూ ఆయ నకు నివాళులు అర్పిస్తున్నది.

### "జనం కోసం జర్నలిస్టులు..

"తెలంగాణ కోసమే తెలంగాణ: జర్నలిస్టులు" అనే స్ఫూర్తిని ఆయన నుంచే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం' అందిపుచ్చుకున్నది. ఆనాడు నిజాం నిర్ణయళ వ్యతిరేక పోరాటంలో తన కలు ద్వారా నాటి సమాజాన్ని చైతన్యవంతం చేశారు షోయబ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం ఉద్యను పండాను ఎంచుకున్నది జర్నలిస్టులకు ఎప్పుడూ ఉద్యోగ భద్రత ఉండదు. ఆయన జీవితమూ అంతే, ముం దుగా ఆయన త్యాజీ పత్రికలో పనిచేశారు. ఆ తర్వాత రయ్యత్, అటు తర్వాత ఇమ్రోజ్ పత్రికల్లో పనిచేశారు. ఓ వైపున తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మరో వైపు రజా కార్ల ఆగడాలు, అలాంటి పరిస్థితుల్లో ఆయన సాయుధపోరాట మార్గమైన కమ్యూనిస్టుల మార్గంలో నడిచారు.

ఖమ్మం జిల్లా ఆదివాసీల తిరుగుబాట్లు జరిగి చైతన్యం పొందిన ప్రాంతం. అక్కడే పుట్టడంతో ఆ ప్రేరణ కూడా ఆయనకు ఉన్నది. కాబట్టే తాను తిరుగుబాటు మార్గంలో మా తృభూమికి స్వేచ్ఛను ప్రసాదించే పోరాటంలో భాగం అయ్యాడు, పాకిస్థాన్రు నాటి నిజాం ప్రభుత్వం ఆర్థిక సాయం చేయడాన్ని వ్యతిరే తరం చెందింది. బీస్తూ తీవ్రస్థాయిలో విమర్శనాత్మక వ్యాసాలు రాశాడు. తెలంగాణ ప్రజల గోర్లు ఊడగొట్టి, రక్తమాంసాలను పిండి వసూలు చేసిన డబ్బు ను పాకిస్తాను ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అప్పటినే అనల్ మాలిక్ సిద్ధాంతాన్ని నిజాం నవాబులు ప్రచారంలో పెట్టారు. అంటే సంస్థానంలో ఉన్న ప్రతి ముస్లిమూ ఓ నిజాం ప్రభువే అని అర్థం. కానీ షోయబ్ ము స్లీం అయి ఉండి నిజాంకు వ్యతిరేకంగా వార్త లు ప్రచురించడం ఏమిటని ఖాసీం రజ్వీ కన్నె ర్ధ జేశారు. చంపేస్తానని బెదిరించాడు. అయి నా షోయబ్ బెదడ లేదు. మరింత పదునుగా వ్యాసాలు రాశారు. ఎందుకంటే ఆయన అని లు సిసలైన దేశభక్తుడు కాబట్టి, చివరకు ఖాసీం రజ్వీ అన్నంత దుర్మార్గం చేశారు షో యబుల్లాఖాన్ను దారుణంగా హత్య చేశారు. తెలంగాణ సమాజం తీవ్రంగా స్పందించింది. కమ్యూనిస్టులు, స్టేట్ కాంగ్రెస్ నాయకులు: పలు రూపాల్లో చేసిన పోరాటానికి నాటిని జాం నవాబు లొంగిపోక తప్పలేదు. నిత్యం ప్రజల కోసం పనిచేసిన దేశభక్తయుత అన్న లిస్టు షోయబుల్లా ఖాన్,

### ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర..

సరిగ్గా ఆయన వారసత్వాన్ని అందిపుచ్చు కుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోకి వచ్చారు తెలంగాణ జర్నలిస్టులు. 2001 నుం – 2014 జూన్ 2 వరకు ఒక ప్రత్యేక పాత్ర పోషించారు. ఆంధ్ర పాలకులు ఎన్ని నిర్బం చాలు పెట్టినా దాన్ని బద్దలు కొట్టి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం ముందు వరసలో నిలిచారు. ఒక ప్రత్యేక రైలు తీసుకొని దేశ రాజధాని ఢిల్లీ. జంతర్ మంతర్ కళాల కవాతు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టేటప్పుడు ఫ్లోర్ మేనేజ్ మెంట్ విషయంలో అన్ని పార్టీలను ఒక్క చోటికి చేర్చి అనుసరించాల్సిన వ్యూహం పై ప్రత్యేకంగా చర్చించారు. మలివిడత ప్రత్యేక రాష్ట్రో ద్యమంలో సీమాంధ్ర మీద యాకు భయపడకుండా. తమ ఉద్యోగాలు పోతాయ భయం లేకుండా ముందు నిలిచారు తెలంగాణ జర్నలి స్టు లు తాము తెలంగాణ సమా జం పక్షాన ఉంటా మని చెప్పారు. చెప్పడమే (కాదు చే నీ చూపించారు. ప్రతి సందర్భంలో చరిత్రీత నాటి నిజాం వ్యతిరేక పోరాటం నుంచి మొన్నటి సీమాంధ్ర పెత్తందారి వ్యతిరేక పోరాటంలో ఈ నేల జర్నలిస్టుల పోరాట, ఆరాటాలను, ఆర్తిని వేడ నేను గుర్తు చేసేందుకోసమే. తెలు జర్నలిస్టు యుల్లా ఖాన్ స్ఫూర్తితోనే ఉన్నారు. ఉంటారు కూడాప్రజల పక్షాన నిలబడుతూ ఈ నెల చైతన్యాన్ని ప్రజలకు నిజానిజాలు నిర్భయంగా చెప్పేం దుకు, వారి జీవితాల్లో వస్తున్న వాస్తవిక మార్పులను చూపెడుతూ ముందుకు సాగు తున్నారు. ఇంతటి చరిత్రలో భాగమై తన జీవతాన్ని జర్నలి జానికి అంకితం చేసిన చారిత్రక ఉనందున ప్రతి జర్నలిస్ట్ ఆయనకు ఘన నివాళు లు అర్పిస్తున్నది.నేడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి) సందర్భంగా నేటి యువతకు "కలం, గళం,దళం,బలం. గా ఆదర్శం అవ్వాలని ఆకాంక్ష తో

**సీనియర్ జర్నలిస్ట్ వెంకటాయోగి రఘురామ్.**


## హ్యాపీ బర్త్‌డే చిరంజీవి అన్న




మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ఒంటరి గా, నిరంతర శ్రమ ఆయుధంగా చేసుకొని తనలోని ప్రతిభతో ఎలాంటి సినీ కుటుంబ నేపథ్యం లేకుండా స్వయంకృషితో మెగాస్టార్ గా నెంబర్ వన్ స్థానాన్ని చేరుకున్న మా ఆరాధ్య నటుడు మా గుండెల్లో కొలువున్న గౌరవ శ్రీ చిరంజీవి గారు తొలినాళ్లలో ఎదురైన ఎన్నో సవాళ్లకు చాలెంజ్ విసిరి విజేతగా మారి జగదే వీరుడా అనేలా తన అభిమానుల గుండెలలో ఖైదీగా మారి సినీ పరిశ్రమలో కార్మికుల కష్టాలను తీర్చడంలో ఆపద్బాంధవుడై , బోలా శంకరుడై, వరాలు కురిపించిన ఒకే ఒక బాస్ మా బిగ్ బాస్ మా ప్రియతమ శ్రీ చిరంజీవి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు


# మైనంపల్లి క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్** ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకో ..మంత్రి హరీష్ రావు పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోక పోతే వెంకటేశ్వర స్వామి కూడా నిన్ను క్షమించరని తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ మాజీ చైర్మన్ ఎ .వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. .పవిత్రమైన తిరుమల లో మైనం పల్లి పాడు మాటలు మాట్లాడారు.

.మంత్రి హరీష్ రావు పై హన్మంత రావు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజం జీర్ణించుకునే పరిస్థితిలో లేదు. హరీష్ రావు చేస్తున్న ప్రజాసేవలో మైనంపల్లి ది పైసా వంతు కూడా ఉండదని అన్నారు. పార్టీ అంతర్గత వేదికల్లో చర్చించాల్సిన విషయాలను బహిరంగంగా మైనం పల్లి ప్రస్తావించడం క్రమశిక్షణా రాహిత్యమే. .మైనం పల్లి లెంపలు వేసుకుని క్షమాపణ చెప్పకపోతే పార్టీ అధిష్టానం ఆయన పై చర్యలు తీసుకోవాలి. మైనం పల్లి తన ఇష్టారీతిగా మాట్లాడితే భరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు. మైనం పల్లికి రాజకీయ పునర్జన్మను ఇచ్చింది బీ ఆర్ ఎస్ యే ..ఈ మాటను మైనం పల్లే స్వయంగా చెప్పారు. .హరీష్ రావు ను విమర్శించడం అంటే బీ ఆర్ ఎస్ ను విమర్శించడమేనని అన్నారు.

# పఠాన్ చేరులో ముదిరాజుల ధర్నా

**సంగారెడ్డి** పఠాన్ చేరులో ముదిరాజులు ధర్నాకు దిగారు. తెలంగాణ రాష్ట్రంలో 60లక్షలకు పైగా ఓటర్లున్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సిటు కేటాయించక పోవడంతో కేసిఆర్ ముదిరాజులకు అన్యాయనీచేస్తూ మోసం చేశాడంటూ నినాదాలు చేసారు. ధర్నాచేస్తూ నిరసన తెలిపారు. పఠాన్ చేరు ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజుకు కేటాయించి ముదిరాజులకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసారు. కాకపోతే, రాష్ట్ర మొత్తంలో ఉన్న ముదిరాజులం ఎకమై అందోళనలు చేస్తామంటూ హెచ్చరించారు.

# వైకాపా గెలుపుకు కృషి చేయాలి

**కాకినాడ** 2024 ఎన్నికల్లో వైసిపి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాకినాడ లో గల డి –కన్వెన్షన్ హాల్లో కాకినాడ సిటీ నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత ఇటీవల మరణించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ బందన హరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇటీవల పదవులు పొందిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ అబ్జర్వర్ అద్దంకి ముక్తేశ్వరరావు, జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ మల్లిక్ , రావూరి వెంకటేశ్వర్లరావు లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బాత్రూమ్ ఇలా క్లీన్ చేస్తే మెరిసిపోతుంది



బాత్‌రూమ్ క్లీనింగ్ అనేది చాలా ముఖ్యం. దీనిని క్లీన్ చేసేటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి.. అప్పుడే పర్ఫెక్ట్ క్లీన్ అవుతుంది.. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి..కరోనా వైరస్ మహమ్మారి ప్రపంచానికి పరిచయమైన దగ్గర నుండీ ప్రజలకి జాగ్రత్త పెరిగిపోయింది. చేతులు కడుక్కోవడం, గ్రోసరీస్ ని శానిటైజ్ చేయడం వంటి పనులు అందరూ పాటిస్తున్నారు. డోర్ నాబ్స్, కిచెన్ రోజూ క్లీన్ చేస్తున్నారు వైరస్ ని లోపలికి రానివ్వకుండా ఉండడం కోసం. కానీ, మీ బాత్రూమ్ ని ఎన్నిసార్లు క్లీన్ చేయాలో ఎప్పుడైనా ఆలోచించారా? పైగా ఈ లాక్ డౌన్ సమయంలో బాత్రూమ్ ని బాగా వాడుతున్నాం కూడా. బాత్రూమ్ లో డిసింఫెక్టెంట్స్ ఎలా వాడితే బాత్రూమ్ శుభ్రంగా ఉంటుందో తెలుసుకోవడానికి చదివేయండి మరి. సరైన పద్ధతి : అందరం ఈ మధ్యకాలంలో తరచూ చేతులు కడుక్కోవడంతో బాత్రూమ్‌కి ట్రిప్స్ ఎక్కువైపోయినాయి. ఇలాంటి సిట్యుయేషన్ లో అందరికీ తలొక టాయిలెట్ ఉంటే బావుంటుంది కానీ, అలా కుదరని పక్షంలో, ఈ క్రింది టిప్స్ పాటిస్తే మంచిది. టాయిలెట్ హైజీన్‌లో భాగంగా మీరు యూజ్ చేసిన తర్వాత టాయిలెట్ సీట్‌ని శుభ్రంగా తుడవాలి. టాయిలెట్ పేపర్ అందుబాటులో పెట్టుకుని కొద్దిగా డిసిన్‌ఫెక్టెంట్ యూజ్ చేసి సీట్‌ని క్లీన్ చేయండి. ఇందువల్ల తర్వాత బాత్రూమ్ కి వచ్చేవారికి కాస్త హాయిగా ఉంటుంది, బాత్రూం లో మంచి హైజీన్ మెయింటెయిన్ అవుతూ ఉంటుంది. కరోనా వల్ల అందరూ ఇంట్లోనే ఉండి తరచూ చేతులు కడుక్కోవడం వల్ల వాష్ బేసిన్ వాడకం కూడా బాగా పెరిగిపోయింది. పైగా, వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఎక్కువ మంది ఇంట్లోనే ఉంటున్నారు. ఇరవై సెకన్ల పాటూ సబ్బు, నీటితో మీరు మీ చేతుల్ని శానిటైజ్ చేసుకుంటున్నారు. బానే ఉంది, మరి వాష్ బేసిన్ దగ్గర ఉండే ట్యాప్ సంగతేమిటి? మీరు చేతులు కడిగిన ప్రతిసారీ ట్యాప్‌ని టచ్ చేస్తారు కదా. వాష్ బేసిన్ ఏరియా క్లీన్ గా ఉండడం కోసం ట్యాప్స్ ని కూడా రెగ్యులర్ గా డిస్ఇన్‌ఫెక్ట్ చేస్తూ ఉండండి. హ్యాండ్స్ వాష్ చేసుకున్న తరువాత మీ ముంజేయితోనో, మోచేతితోనో ట్యాప్ క్లోజ్ చేయడం మంచి పద్ధతి. రోజుకి రెండు మూడు సార్లైనా ట్యాప్స్ ని డిస్ఇన్‌ఫెక్ట్ చేయాలి. సోప్ వాటర్‌తో బాత్రూం డోర్ నాబ్స్, టాయిలెట్ సీట్, వాష్ బేసిన్, ట్యాప్స్‌ని రోజూ క్లీన్ చేయాలి. టాయిలెట్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండండి, అలాగే మీరు వాడిన తరువాత శానిటైజ్ చేసి వస్తే తరువాత బాత్రూమ్ కి వెళ్ళేవారికి బావుంటుంది. ఇంట్లో ఎవరికైనా ఒంట్లో బాగుండకపోయినా, సింప్టమ్స్ ఏవైనా కనిపిస్తున్నా వారిని ఐసొలేట్ చేసి వారికి సెపరేట్ బాత్రూమ్ కేటాయించడం అవసరం. మీరు ఖంగారు పడిపోయి దేన్నీ క్లీన్ చేయనక్కరలేదు, రెగ్యులర్ గా క్లీన్ చేస్తూ ఉంటే చాలు, సరిపోతుంది. అలాగే, ఇంట్లో అందరూ కూడా ఆప్టిమమ్ హైజీన్ మెయింటెయిన్ చేస్తూ శానిటైజ్ చేస్తూ ఉంటే మీ బాత్రూమ్ క్లీన్ గా నీట్ గా ఉంటుంది.వీటితో పాటూ ఇంకొన్ని టిప్స్ పాటిస్తే మీ బాత్రూమ్ ఎప్పుడూ తళతళలాడుతూ ఉంటుంది. అవేమిటో చూసేయండి మరి.1. స్నానం తరువాత విడిచిన బట్టల్ని కంపల్సరీగా బయటకి తెచ్చి ఉతికే బట్టలు ఉంచే ప్లేస్‌లో పెట్టేయాలి. 2. తడి టవల్ అక్కడే రాడ్ మీద ఉంచకుండా బయటకి తెచ్చి ఆరవేయాలి.3. ఫ్లష్ చేయబోయేముందు టాయిలెట్ లిడ్ క్లోజ్ చేసి ఫ్లష్ చేయాలి.4. మీరు వాడే ప్రోడక్ట్స్ బయటకి కనిపించకుండా ఉండేలా క్యాబినెట్ లో పెట్టుకుంటే వాటి మీద డస్ట్ పేరుకోకుండా ఉంటుంది.5. టూత్ బ్రషెస్ ఎప్పుడూ కూడా ఓపెన్ గా ఉంచకూడదు. 6. రాత్రి పడుకునే ముందు బ్రష్ చేసుకున్నాకి ఒకసారి వాష్ బేసిన్ క్లీన్ చేసి వచ్చేస్తే హాయిగా ఉంటుంది.7. బాత్రూమ్ వాడిన తరువాత ఐదు నిమిషాలు ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్ చేసి ఉంచితే, ఎలాంటి వాసనలూ ఉండవు.8. బాత్రూమ్ క్లీన్ చేసే ప్రోడక్ట్స్ బాత్రూం లోనే పెట్టుకోండి.9. కంటికి కనిపించేలా ఎన్ని వస్తువులుంటే క్లీన్ చేసేటప్పుడు అంత పని పెరుగుతుంది. 10. మీరు బాత్రూం లోపలికి వెళ్ళినప్పుడల్లా సోప్ ని బాక్స్ లో తిరగేసి పెట్టి రండి. ఇలా చేస్తూ ఉంటే సోప్ ముద్దగా అవ్వదు. లేదా, స్నానం తరువాత సోప్ బాక్స్ బయటకి తెచ్చి గాలికి ఆరనివ్వండి.11. మీరు వాడని పెర్ఫ్యూమ్ ని బాత్రూమ్ లో ఉంచి మీరు బయటకి వస్తున్నప్పుడల్లా కొద్దిగా లోపల స్ప్రే చేసి వచ్చేయండి. బాత్రూమ్ మంచి స్మెల్ వస్తూ ఉంటుంది. అయితే, స్ప్రే చేశాక వెంటనే లోపలికి వెళ్ళకండి.

# నేను దేనికీ భయపడను..

# నా కొడుకే ముఖ్యం

- ముదురుతున్న మైనంపల్లి వివాదం
- సోమవారం వ్యక్తిగతంగా మాట్లాడానాని వెల్లడి
- నా కృషితో ఎదిగాను, అలాగే ఉంటాను
- నియోవజర్గ ప్రజలతో మాట్లాడి కార్యాచరణ ప్రకటిస్తా
- మరోసారి మైనంపల్లి హాట్ కామెంట్స్



తిరుమల (ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పై మాటల యుద్ధానికి దిగారు. కెసిఆర్ కుటుంబం పై చేసిన వాక్యాలను జీర్ణించుకోలేకపోతున్నారు.

మంత్రి హరీష్ రావుపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. మెదక్ అభివృద్ధిని హరీష్ రావు అడ్డుకున్నారని అక్కడ పెత్తన చేస్తున్నారని కీప్ గా చూస్తున్నారని సోమవారం తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ మండిపడ్డారు. రబ్బర్ చెప్పులతో వచ్చిన హరీష్ లక్ష కోట్లకు ఎదిగారని ఆరోపించారు. చాలా మంది రాజకీయ జీవితాలను నాశనం చేశారని తన కొడుక్కు టికెట్ దక్కకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో తన తడాఖా ఎంటో చూపిస్తానని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మరోసారి కీలక కామెంట్స్ చేశారు. తాను ఎక్కడా పార్టీ గురించి మాట్లాడలేదని, నిన్న చేసిన కామెంట్స్ తన వ్యక్తిగతమని అన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీని ఏమీ అనలేదని అలాగే సీఎం కేసీఆర్ కూడా తనను ఏమీ అనలేదని చెప్పారు. తన కొడుక్కి మెదక్ టికెట్ ఇస్తే బంఫర్ మోజార్టీతో విజయం సాధిస్తామన్నారు.

"నేను నిన్న పర్సనల్‌గా మాట్లాడాను నా కొడుకు సర్వీస్ చేస్తున్నాడు కాబట్టి సపోర్ట్ చేస్తా నేను పార్టీ గురించే ఎక్కడా మాట్లాడలేదు. నా సన్ నాకు ఫస్ట్ ఇంపార్టెంట్. ఎందుకంటే వాడు సోషల్ సర్వీస్ చేస్తున్నాడు. నేను న్యాయం వైపే ఉంటా నేను హార్డ్ వర్క్‌తో పైకి వచ్చా, అంకితభావంతో పని చేశా, నేను జీవితంలో ఎవర్నీ ఇబ్బంది పెట్టలేదు. నన్నెవరైనా ఇబ్బంది పెడితే నేను పెడతా, అది నా పాలసీ అని అన్నారు. హైదరాబాద్ వెళ్లాక అన్ని విషయాలు చెబుతా నా రాజకీయ జీవితం మెదక్‌లోనే మొదలైంది. అక్కడ కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత కార్యచరణ ప్రకటిస్తా తెలంగాణ ఉద్యమం సమయంలో మెదక్ జిల్లా నుంచి నేనొక్కడినే ఎమ్మెల్యే, నా కేడర్‌ను కాపాడుకుంటా నేను దేనికీ భయపడను. నన్ను ఎవరైనా టచ్ చేస్తే నేను ఊరుకోను. గతం చూడండి నేను ఏ పార్టీని విమర్శించను, నాకు ఏది అనిపిస్తే అది చేస్తా, దటీజ్ మైనంపల్లి. మా అబ్బాయికి టికెట్ ఇస్తే గెలుస్తాం. బంఫర్ మెజార్టీతో విజయం సాధిస్తాం, సీఎం కి రిక్వెస్ట్ చేస్తున్నా మా అబ్బాయికి సీటిస్తే గెలిపించుకుంటా సీఎం నన్ను ఏమీ అనలేదు. పార్టీని నేను ఏమీ అనలేదు. దేవుడిపై ప్రమాణం చేసి చెబుతున్నా నేను ఇప్పటి వరకు ఏ పార్టీతో సంప్రదింపులు జరపలేదు. అని మైనంపల్లి మరోసారి కామెంట్స్ చేశారు.

ఇక మైనంపల్లి కామెంట్లపై సోమవారం మంత్రి కేటీఆర్, కవిత స్పందించారు. తాము మంత్రి హరీష్‌కు అండగా ఉంటామని చెప్పారు. ఆయన పార్టీకి మూలస్తంభం వంటి వాడని ఆయనపై చేసిన కామెంట్లు సమంజసం కాదని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి చాలా కష్టపడ్డాడని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదే విషయంపై నిన్న టికెట్ల ప్రకటన సమయంలో సీఎం కేసీఆర్ సైతం స్పందించారు. మైనంపల్లి వాఖ్యలను మీడియా సీఎం దృష్టికి తీసుకెళ్లగా తామైతే టికెట్ ఇచ్చామని ఆ తర్వాత పోటీ చేయటం చేయకపోవటం వారి ఇష్టమన్నారు. పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదన్నారు. కాగా మెదక్ అసెంబ్లీ టికెట్‌ను మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడు రోహిత్‌కు ఇవ్వాలని పట్టపడుతున్నారు. అయితే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పద్మా దేవేందర్ రెడ్డికే మరోసారి టికెట్ కేటాయించారు. తన కుమారుడికి టికెట్ రాకుండా హరీష్ అడ్డుపడుతున్నాడని మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే మైనంపల్లి త్వరలోనే కాంగ్రెస్ గూటికి చేరనున్నారనే ప్రచారం కూడా జోరుగా జరుగుతుంది.

# రాజకీయ ప్రయోజనాల కోసమే కవిత దొంగ దీక్ష

**బిఆరెస్ పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదు**

**బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లిక్కర్ స్కాంలో పీకల్లోతూ అవినీతిలో కూరుకుపోయిన ముఖ్యమంత్రి తనయ ఎమ్మెల్సీ కవిత తెలంగాణా మహిళల దృష్టిని మల్లించడానికి చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే భేషరుతుగా మద్దతిస్తామంటూ 18 పార్టీల మద్దతు కూడగట్టి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర దొంగ దీక్ష చేసిన కవిత నిన్న ముఖ్యమంత్రి ప్రకటించిన రానున్న ఎన్నికల్లో 115 సీట్ల టికెట్ కేటాయింపులో 33% రిజర్వేషన్ ఎందుకు పాటించలేదని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. బిఆరెస్ పార్టీ మొదటి నుండి కూడా మహిళలు అంటే గౌరవం లేదని కేవలం మహిళల ఓట్ల కోసమే 33% రిజర్వేషన్ అంటూ రాజకీయం చేస్తున్నారని అందుకే మొదటిసారి కెసిఆర్ క్యాభినెట్లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని అన్నారు. గత ఎన్నికల్లో నలుగురు మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చి 33% రిజర్వేషన్ కల్పించాలని బీజేపీని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ కవిత తన తండ్రిని ఎందుకు ఒప్పించలేక ఎదుగురికి మాత్రమే అవకాశం కల్పించడం మహిళా స్పూర్తికి తూట్లు పొడవడమే అన్నారు. సామాజిక తెలంగాణా అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టిన బిఆరెస్ పార్టీ 56% ఉన్న బీసీలకు 23 టికెట్లు ఇవ్వడం ఒక్క శాతం కంటే తక్కువగా ఉన్న వెలమ సామాజిక వర్గానికి 11సీట్లు ఇవ్వడం 6% ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 40 సీట్లు కేటాయించడం సామాజిక తెలంగాణా ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల క్రితం మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేసిన బీసీ మంత్రి ఈటెల రాజేందర్ స్థానంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పట్నం మహేందర్ రెడ్డిని క్యాభినెట్లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించడం బీసీ సామాజిక వర్గాన్ని అవమానించడమేనని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యం అని ఇందుకు నిదర్శనం మోడీగారి క్యాభినెట్లో 12 మంది ఎస్సీ మంత్రులు 8 మంది ఎస్టీ మంత్రులు ఉన్నారని దేశవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారని అన్నారు.బిఆరెస్ పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదని అందుకే గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శంకర్ నాయక్, పాడి కౌశిక్ రెడ్డి, తాటికొండ రాజయ్య, దుర్గం చిన్నయ్య, వనమా రాఘవ లాంటి వారు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు.

# బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాపై బిసి సంఘాల ఆగ్రహం

- ఓట్లు మావి సీట్లు మీవా
  బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను మార్చాలి
- ఈనెల 24 న రాష్ట్ర వ్యాప్తంగా అంబేత్కర్, పూలే విగ్రహాల వద్ద నిరసనలు, ధర్నాలు
- 26 న బిసి సంఘాల నేతలతో ప్రత్యక్ష కార్యాచరణ ప్రణాళిక
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



**హైదరాబాద్ :** బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో బిసి లక్కు జరిగిన అన్యాయం పై ఈనెల 24 న రాష్ట్ర వ్యాప్తంగా అంబేత్కర్,పూలే విగ్రహాల వద్ద నిరసనలు, ధర్నాలు చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో 62 శాతం ఉన్న బిసిలకు 23 సీట్లు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కెసిఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాను సవరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిసి కులాల నాయకులతో కలిసి మాట్లాడుతూ బీసీలలో 136 కులాలు ఉంటే కేవలం 5 కులాలకు టికెట్లు ఇచ్చారని, మిగిలిన 131 కులాలు ఓట్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో 80 మంది బీసీలు బలమైన అభ్యర్థులు ఉన్నారు. అరశాతం లేని రెడ్లకు 40 టికెట్లు కేటాయించారని, రెడ్లకు కేసీఆర్ భయపడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సామాజిక న్యాయం లేదని, బిసి ద్రోహుల పార్టీ అన్నారు. ఈటెల ను బర్తరఫ్ చేసిన మంత్రి స్థానాన్ని మరో రెడ్డికి కేటాయించేందుకు చూస్తున్నారని అన్నారు. పథకాలు అణగారిన వర్గాలకు, పదవులు అగ్రకులాలకు ఇస్తున్నారని మండిపడ్డారు. మహిళ బిల్లు కావాలని ఢిల్లీలో ధర్నా చేసిన కవితకు రాష్ట్రంలో 7 మంది మహిళలకు టికెట్లు ఇచ్చారని బిఆర్ఎస్ జాబితాలో ఒక్క బిసి మహిళ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 24 న రాష్ట్ర వ్యాప్తంగా పూలే, అంబెడ్కర్ ర్యాలీలు ధర్నాలు నిర్వహిస్తామన్నారు. 26 న బిఆర్ఎస్ పార్టీలో మోసపోయిన అభ్యర్థులతో హైదరాబాద్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. 60 మంది అగ్రకులాలకు కేటాయించిన అభ్యర్థులను ఎలా ఓడించాలో ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

తెలంగాణలో వారసత్వ రాజకీయాలకు దారితీస్తున్నారని అన్నారు. బీసీలు బిఆర్ఎస్ పార్టీపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 9 శాతం జనాభా ఉన్న అగ్రకులలకు 54 శాతం ప్రధాన్యత ఇచ్చారని, ఇదేనా సామాజిక న్యాయం? బిఆర్ఎస్ అంటే భారత రెడ్ల రాజ్య సమితిగా మారిందన్నారు. 60 శాతం ఉన్న బిసిలకు 20 శాతం టికెట్లు ఇచ్చి అన్యాయం చేశారని అన్నారు. అమెరికాలో ఉండి ట్వీట్లు చేస్తున్న కేటీఆర్ అమెరికాను చూసి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. అక్కడ రెండు సార్లు మాత్రమే పోటీ చేస్తారని అన్నారు.

సిట్టింగ్ లకు టికెట్లు ఇవ్వడం పాత చింతకాయ్ పచ్చడి అని అన్నారు. రెడ్లకు ప్రధాన్యత ఇవ్వాలని కెసిఆర్ ఇతర పార్టీలలు హింట్ ఇచ్చారని అన్నారు. బీద రెడ్లకు టికెట్ ఇవ్వకుండా, వందలా కోట్లు ఇచ్చిన వాళ్ళకే ఇచ్చారన్నారు.బి ఫార్మ్ ఇచ్చేటప్పుడు అగ్రకులకు, లేదా కవితకు ఇవ్వడానికి కామారెడ్డి టికెట్ కెసిఆర్ రిజర్వ్ చేసి పెట్టికున్నాడని అన్నారు. బిఆర్ఎస్ ఉన్నది రెడ్ల కోసమా? సామాజిక న్యాయం అని చెప్పుకోవడానికి అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ఎక్కడి కక్కడ నిలాదీయాలని అన్నారు. ఆత్మ గౌరవం ఉన్న బీసీలు తిరుగుబాటుకు సిద్ధం కావలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి సంఘ నాయకులు కులకచర్ల శ్రీనివాస్, దుర్గయ్య గౌడ్, కానకల శ్యామ్, గొడుగు మహేష్ యాదవ్, నాగరాజు గౌడ్, మధు, సింగం నాగేష్, శ్యామల, కుందారం గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3 ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ సముదాయాలు ప్రారంభించాలి

**తిరుపతి** తిరుపతి నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ పనులు అన్ని పూర్తి చేసి సెప్టెంబర్ 3వ తేది ప్రారంభించాల్సిందేనని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి హరిత అన్నారు. తుడా కార్యాలయం వెనుక నిర్మాణంలో వున్న ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ పనులను మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంలో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు 40 కోట్ల రూపాయలతో 600 మంది సిటింగ్ కెపాసిటితో కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా ఆడిటోరియం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆర్ట్ స్టూడియో, డిజైన్ స్టూడియోలను నిర్మిస్తున్నామని తెలుపారు.

ఇప్పటి వరకు ఆడిటోరియం, ఆర్ట్ స్టూడియో పనులు పూర్తి అయ్యాయని, సెప్టెంబరు 3వ తేది ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆడిటోరియం అందుబాటులోకి రావడంతో సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించు కోవడానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ పనులను వేగవంతం చేసి 3వ తేది ప్రారంభించేందుకు సిద్ధం చేసేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. దేవిక, ఏఈకాం సంస్థ ప్రతినిధి బాలాజీ తదితరులు ఉన్నారు.

# ల్యాండ్ సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు




మంథని( ప్రశ్న న్యూస్) జిల్లా ల్యాండ్ సర్వేర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణపతి తప్పుడు సర్వే కారణంగా తాను భూమిని కోల్పోయానని ముత్తారం మండలం మచ్చ పేటకు చెందిన ముత్తే సంపత్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశాడు. డి ఐ గణపతి తన భూమి సర్వే నంబర్ 32 ఏ/2 విస్తీర్ణం 4.08 తన తప్పుడు కొలతలతో భూమి ఓవర్ లాప్ అవుతుందని కోర్టుకు నివేదిక సమర్పించాడు. నిజానికి ఓవర్ లాప్ అవుతున్న భూమి సర్వే నెంబర్ 30/ఏ/1 గొర్ల రాజయ్య సర్వేనెంబర్ 28 ఎర్రం కనకమ్మ భూములు పూర్తిగా నాలుగు ఎకరాల 35 గుంటల భూమి ఓవర్ లాప్ అవుతుంది. కానీ డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణపతి గొర్ల రాజయ్య 30/ఏ/1 సర్వే నెంబర్ కు ఎటువంటి సమస్య లేదని కోర్టుకు నివేదిక ఇచ్చారు నిజానికి కోర్టు కేసులో ఉన్న 32ఏ /1,30/ఏ/1 సర్వే నెంబర్లు ముత్తె రాజయ్య , గొర్ల రాజయ్యకు చెందిన 30/ఏ/1 కోర్టు సమస్యని పరిష్కరించడానికి వచ్చి కేవలం 30 నిమిషాలలో సర్వే చేసి రాజయ్యకు చెందిన 30/ఏ/1 భూమికి అనుకూలంగా కోర్టుకు నివేదిక సమర్పించారు ఎటువంటి కోర్టు కేసుతో సంబంధంలేని 32/ఏ/2 సర్వే నెంబరు గల నా భూమికి సమస్య ఉందని నాకు జిల్లా సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణపతి అన్యాయం చేశాడని వాపోయాడు తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను అభ్యర్థించినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన పుట్ట మధు



మంథని( ప్రశ్న న్యూస్ ) బీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను నామినేట్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మంగళవారం జెడ్పీ చైర్మన్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో మూడోసారి మంథని అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, బీఆరెస్ రాష్ట్ర యువనాయకుడు జక్కు రాకేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో మాధవరాన్ని సన్మానం చేసిన ఉద్యమకారులు పోచయ్య



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మొన్న సిఎం కేసిఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు కొత్త వారికి అవకాశం కల్పిస్తూ నూటపదిహేను నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు.అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆరెఎస్ శ్రేణుల్లోనూతన ఉత్సాహాన్నిచ్చే విధంగా జాబితా ఉందని పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో వివిధ నియోజకవర్గాల్లో బిఆరెఎస్ నేతలు, కార్యకర్తలు తమ నాయకుల పేర్లు జాబితాలో ఉండడం, అదిగాకసిఎం కేసిఆర్ నోట వారి పేర్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఏ శుభ వార్త విన్న పార్టీ నాయకులకు,ఉద్యోగులను శాలువా, స్వీట్లు, పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపే సాంప్రదాయానికి వీడ్కోలు పలుకాలి అంటూ ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ పిలుపు నిచ్చిన విషయం విదితమే.ఈనేపథ్యంలో కూకుట్పల్లినియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంత్రి మాటలను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గం ఇంచార్జ్ లకు , బిఆరెఎస్ సినియర్ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ని కలిసే ముందు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు అందజేసివారి ఉదారతను చాటుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.ఆయన మాటలను గౌరవిస్తూకొత్తరకంగా నలుగురు మెచ్చే విధంగా, పదిమందికి ఉపయోగపడే వీలుగా "టవల్స్"తోసన్మానం చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురినిఆకర్షించారు.సినియర్ ఉద్యమకారులు, బిఆరెఎస్ సినియర్ నాయకులు సిహెచ్.పోచయ్య,అయిలీ . అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మీ సన్మానం చేసి పద్ధతిని స్వాగతిస్తూ, నలుగురు నచ్చి,మెచ్చే ఆలోచన బాగుందన్నారు, అభినందించారు.

# కెసిఆర్ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ని ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా లో పేరు ప్రకటించి,3వ సారి జగిత్యాల నియోజకవర్గం నుండి బి అర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించిన సందర్భం గా కేసిఆర్ ని ఎమ్మెల్సీ ఎల్ రమణ తో కలిసి పుష్ప గూచ్చం అందజేసిధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,వెంట మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

# కేసీఅర్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

## - మచ్చుకైనా లేని లా అండ్ ఆర్డర్

## అందెల శ్రీరాములు

- రాష్టంలో కేసీఅర్ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాడు
- మచ్చుకైనా లేని లా అండ్ ఆర్డర్
- విచ్చలవిడిగా మధ్యం అమ్మకాలతో క్రైం రేటు పెరిగింది
- రాష్టంలో మహిళలకు రక్షణేది
- మైనర్ బాలికలపై మానభగాలు జరగడం ప్రభుత్వ పాలన వైపల్యమే
- ప్రతి రోజు ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుచున్నను కిమ్మనని ప్రభుత్వం, పోలీసులు
- మద్యం అమ్మకాలపై వచ్చే డబ్బు కోసమే మధ్యం మత్తుకు యువతను ఆకర్శితులయేలా ప్రోత్సాహం
- రేప్ లు, మర్డర్లు, రౌడీయిజానికి అడ్డాగా మారిన మహేశ్వరం నియోజకవర్గం
- ఎన్నికల ముందు ఎంఐఎం, బీఅర్ఎస్ కార్యకర్తల దౌర్జన్యాలతో ప్రజలలో భయబ్రాంతులను సృష్టిస్తున్నారు




**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, మధ్యానికి భానిసలైన యువకులు మద్యం మత్తులో విచక్షణను కోల్పోయి నేరాల భారిన పడుతున్నను ప్రభుత్వానికి సోయిలేదని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి గ్యాంగ్ చేతిలో రేప్ కు గురైన భాధిత బాలిక కుటుంబ సభ్యులను మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో పరామర్శించిన అనంతరం అందెల మాట్లాడుతు రాష్ట్రంలో నేరాలు ఘననీయంగా పెరిగాయని దీనికి కారణం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలేనని విమర్శించారు. ప్రభుత్వం చేతగాని తనంతో ఆర్థిక క్రమశిక్షణను కోల్పోయి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నేడు కనీసం ఉద్యోగులకు జీతభత్యాల ఇవ్వలేని దుస్థితికి దిగజారిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. గత తోమ్మిది సంవత్సరాలుగా నిద్రమత్తులో ఉన్న ఇక కుట్రపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తు నేరచరిత్ర, అవినీతి మరకలున్న తన సొంత భజన టీంకే టికెట్లు ఇచ్చి డబ్బు వెదజల్లి, మద్యం వరద పారించి మళ్ళీఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. అందరికన్న ముందే అభ్యర్థుల జాబితాను ప్రకటించి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై పెరుకుపోయిన వ్యతిరేఖత నుండి ప్రజల దృష్టి మరల్చే విధంగా డబ్బు సంచులతో అభ్యర్థులను క్షేత్రస్థాయికి పంపేందుకు రంగం సిద్దం చేసాడని, ఇక జిల్లాల్లో గ్రామాలలో డబ్బుల గలగలలు, మద్యం వరద పారనున్నాయని, దీంతో కేసీఅర్ ఇంకెన్ని అనర్థాలు, నేరాలకు కారకుడవుతాడో నని ఆగ్రహం వ్యక్తం చేసాడు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట అత్యాచారాలు,గ్యాంగ్ రేప్ లతో రాష్ట్రం అట్టుడికి పోతుంటే చర్యలు చేపట్టాల్సిన సీయం పక్క రాష్ట్రాల పర్యటనలు, కుటిల రాజకీయాలతో బిజిగా మారడం మన కేసీఅర్ ఎన్నికల గంట మ్రోగడంతో ఉలిక్కిపడి కంగారులో ప్రజలపై ప్రేమను చూపుతు వరాల జల్లులు కురిపిస్తున్నడని విమర్శించారు. దురదృష్టకరమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గంజాయి బ్యాచ్ చేతిలో బాలిక రేప్ కు గురవడం అత్యంత హేయమైన విషయమని ఆవేదన వ్యక్తంచేశారు. మత్తు పదార్థాలను యద్దేచ్ఛగా అమ్ముతుండడం వల్లనే మత్తుకు బానిసలుగా మారిన యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పదుతున్నారని ప్రజలు ఎన్నో సార్లు మొర పెట్టుకున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మద్యం అమ్మకాలతో సమకూరుతున్న డబ్బు కోసమే నేడు ప్రభుత్వం నడుస్తుందని, ఈ నేపద్యంలోనే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను నిర్వహిస్తు మైనర్ల నుండి వృద్దుల వరకు మత్తుకు బానిసలుగా మార్చేందుకు ప్రోత్సహిస్తున్నారని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మాత్రం ఆదాయం మత్తులో మునిగి తేలుతుందని అందెల మండిపడుతు ఈ రేప్ తో సంఘటనతో సంభందమున్న 8 మంది సభ్యుల గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉండగా మహేశ్వరం నియోజక వర్గాన్ని కొంతమంది ఎంఐఎం గుండాలు, బీఆర్ఎస్ తో చేతులు కలిపి రేప్ లు, మర్డర్లు, రౌడీయిజానికి అడ్డగా మార్చుకొని ఎన్నికల ముందు అలజడి సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

## తొమ్మిదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

### - మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్** సీఎం కేసీఆర్ ఆగ మేఘాల మీద 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. దాని వల్ల ప్రజలకు ఎం ఒరిగిందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ఇప్పటి నేతలంతా గతంలో పోటీ చేశారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. గతంలో పోటీ చేసిన వారు ఎవరెవరు ఎలాంటి వారని యావత్ రాష్ట్రం చూసింది. మైనంపల్లి హరీష్ రావు గురించి డబ్బా పెట్టె స్లిప్పర్ చెప్పులు అన్నారు. ఇప్పుడు వేల కోట్లు ఎలా వచ్చాయి? కేటీఆర్ అదంతా అబద్ధం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. మైనంపల్లి హన్మంతరావు తిరుపతి వెంకటేశ్వరుని సాక్షిగా మాట్లాడారు. మైనంపల్లి దెబ్బ కేసీఆర్ కి రుచి చూపించాలి. ఆత్మగౌరవం, రోషం, పౌరుషం ఉండాలి. పట్నం మహేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్న పట్నం పౌరుషం చూపించాలి. కెసిఆర్ కి దిమ్మ తిరగాలని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగతి భవన్ వచ్చినప్పుడు గేట్లు తెరుచుకోవు. అప్పుడు ఆత్మగౌరవం ఉండదా ? గాంధీభవన్లో, ఢిల్లీ ఏఐసిసిలో కూడా టికెట్ల కోసం కొట్టుకుంటాం? మాకు ఆ ప్రజాస్వామ్యం ఉంది. కేసీఆర్ కుటుంబానికి, నెహ్రూ కుటుంబానికి భూమికి ఆకాశానికి ఉన్నంత ఉంది. కేసీఆర్ గజ్వెల్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నారంటే ఓటమిని అంగీకరించినట్టే. తెలంగాణ లో అవినీతి, అరాచకం, భూకబ్జాలు పెట్రేగిపోతున్నాయి. అక్టోబర్ 16 మా మేనిఫెస్టో రిలీజ్ చేస్తామంటున్నారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత బైబిల్, ఖురాన్ అన్నారు. మరి గత మేనిఫెస్టో ఎందుకు అమలు చేయలేదు. రాష్ట్ర ప్రజలకు ముందు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి. ధరణి, భూ మాఫియా పై సిబిఐ విచారణ చేపించగలరా? కేసీఆర్ కుటుంబం తెలంగాణ అమరవీరుల రక్తపు కూడు తింటున్నారు. ఉప ఎన్నికల్లో మీరు పెట్టిన ఖర్చు ప్రపంచంలో ఎవరు పెట్టలేదు. మీరు ఇందులో ఆదర్శమా? 26 న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వస్తున్నారు. ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ ఉంటది. 9 సంవత్సరాల్లో లక్ష రుణమాఫీ కి వడ్డీ లక్ష అయింది. మీరు వడ్డీ మాత్రమే మాఫీ చేశారు. మీరు ట్రైలర్ చూసారు. మీ 9 ఏళ్ళ సినిమా ఇప్పుడు ఎండ్ కావడానికి వచ్చింది. కారును గుద్దుడు గుద్దితే అప్పడం కావాలి. నేను కొల్లాపూర్ నుండి పోటీ చేయడానికి అప్లికేషన్ పెట్టుకుంటున్నానని వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అవసరమే. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు కాంగ్రెస్ పూర్తి చేసిందని అన్నారు.

## కేడీసీసీ సిబ్బందితో చైర్మన్ సమావేశం

### - కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్. విజయ మనోహరి

**పత్తికొండ** పత్తికొండ పట్టణంలో గల సాయిబాబా దేవాలయ ఆవరణలో కెడి సి సి బ్యాంక్ సిబ్బంది మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేడీసీసీ బ్యాంక్ చైర్మెన్ ఎస్. విజయ మనోహరి ఘనంగా స్వాగతం పలికారు

కెడిసిసి బ్యాంక్ అధ్యక్షురాలిగా ఎంపికైన తర్వాత విజయ మనోహరి పత్తికొండ రావడం ఇదే ప్రథమం.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కుటుంబానికి, బ్యాంకుకు విడదీయారని బంధం అని, తమ మామ ఎస్ వి సుబ్బారెడ్డి గతంలో జిల్లా చైర్మన్ గా ఆప్కాబ్ చైర్మన్ పదవిని చేపట్టారని గూర్తు చేశారు. సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు, సెక్రటరీ లు, సింగల్ విండో సిబ్బంది ,బ్యాంకు అధికారులు, సహకార సంఘం అ.ఇ.వా లుస్టాఫ్ మరియు డీజీఎం , డిసిసి బ్యాంక్ రామ్మోహన్, మల్లికార్జున స్వామి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మల వర్గం భేటీ

### - భవిష్యతు కార్యాచరణపై దృష్టి

**ఖమ్మం** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణ పురం వద్ద ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్లో తుమ్మల నాగేశ్వరరావు వర్గం నాయకులు సమావేశమయ్యారు. తుమ్మల నాగేశ్వరరావు కు బీఆర్ఎస్ వా టిక్కెట్ కేటాయించక పోవడంతో అసంతృప్తి తో ఉన్న ఆయన వర్గ నాయకులు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. తుమ్మల కు టిక్కెట్ వస్తుందని ఆశించినప్పటికీ పాలేరు టిక్కెట్ ను బీఆర్ఎస్ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి కేటాయించింది. దీంతో భవిష్యత్ కార్యాచరణ పై తుమ్మల వర్గ నాయకులు దృష్టి సారించారు.

## స్పేస్ మాడ్యూల్ మాడ్యూల్‌లోని ఇంజిన్లు ఆఫ్ కాలేదు

**మాస్కో :** రష్యా స్పేస్ మాడ్యూల్ లూనా-25 చంద్రుడిపై కూలిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రయోగం విఫలం కావడానికి గత కారణాలను రష్యా అంతరిక్ష సంస్థ రాస్‌కాస్మోస్ వెల్లడించింది. ఆ ఏజెన్సీ అధిపతి యూరి బోరిసోవ్ కొన్ని విషయాలను తెలిపారు. నిర్దేశిత సమయంలో ఆ మాడ్యూల్‌లోని ఇంజిన్లు ఆఫ్ కాలేదని అన్నారు. దాంతో ఆ లూనా-25 అనుకున్న కక్ష్యను దాటి మరో కక్ష్యలోకి వెళ్లినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు తాము అనుకున్నట్లు ఇంజిన్ షటౌడన్ కాలేదని, ముందుగా అనుకున్నట్లు 84 సెకన్లలో ఇంజిన్ ఆఫ్ కావాలని, కానీ ఆ ప్రక్రియ జరిగేందుకు 127 సెకన్లు పట్టిందని, దాంతో లూనా-25 కూలి పోవాల్సి వచ్చిందని బోరిసోవ్ తెలిపారు.ఇంజిన్లు అనుకున్న సమయానికి ఆఫ్ కాకపోవడం వల్లే లూనా-25 మిషన్ ఫెయిల్ అయినట్లు బోరిసోవ్ వెల్లడించారు. ఇదే ప్రధాన కారణమన్నారు. ఈ ఘటనపై మరింత లోతుగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రొపల్షన్ సిస్టమ్‌లో మిషన్ ఆపరేషన్ సరిగా జరగకపోవడం వల్ల .. లూనార్ ఆర్బిట్ నుంచి వ్యోమనౌక ముందుకు వెళ్లిందని, దాని వల్ల అది చంద్రుడిపై కూలిందని ఆయన తెలిపారు.మిషన్ విఫలమైనా, తమ స్పేస్ ఇంజినీర్లు విలువైన అనుభవాన్ని గ్రహించారన్నారు. ఈ మిషన్‌లో జరిగిన పొరపాట్లను అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటామన్నారు. లూనా-26, 27, 28 మిషన్లు భవిష్యత్తులో సక్సెస్ అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. చంద్రుడిపై దక్షిణ ధ్రువం అత్యంత క్లిష్టమైంది. అక్కడి ప్రాంతం అంతా ఎగుడుదిగుడుగా ఉంటుంది. చాలా వరకు దేశాలు తమ ల్యాండర్లను చంద్రుడి ఈక్వేటర్ ప్రాంతంలో దించాయి.రష్యా స్పేస్ ఏజెన్సీకి చెందిన సీనియర్ శాస్త్రవేత్త, 90 ఏళ్ల మిఖైల్ మారోవ్ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. ఆయన్ను ప్రస్తుతం క్రిమ్లిన్‌లో ఉన్న సెంట్రల్ క్లినికల్ హాస్పిటల్‌లో చేర్పించారు. లూనా-25 మిషన్ విఫలం కావడంతో ఆయన సడెన్‌గా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది.

## బ్రాహ్మణ పల్లెలో భగ్గుమన్న వైసీపీ విభేదాలు

**నంద్యాల** జిల్లా చాగలమర్రి మండలం, బ్రాహ్మణ పల్లె గ్రామంలో జఅఖ రెండు వర్గాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.1 వ వార్డుకు చెందిన అనురాధ, ఉప సర్పంచ్, రెండవ వార్డు సభ్యురాలు సుబ్బ లక్ష్మమ్మ, ఆరవ వార్డు సుధారాణి, ఎనిమిదో వార్డు స్వర్ణలత అందరూ కలసి చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో వైసీపీ వర్గానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో మహబూబ్ దేలా కు తమ రాజీనామా పత్రాలు అందజేయడం జరిగింది. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తాము రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.2021 లో పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామంలో ఉండే వైసీపీకి చెందిన రెండు వర్గాల నాయకులు సర్పంచి పదవికి ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు.

వైసిపి వర్గానికి చెందిన శ్రీనివాసరెడ్డి వర్గీయులు 2 సంవత్సరాలు, కిరణ్ కుమార్ రెడ్డి వర్గీయులు 3 సంవత్సరాలు సర్పంచి పదవి ని చేపట్టడానికి తీర్మానం చేసుకున్నారు. దాని ప్రకారం ఎనిమిది వార్డులు, సర్పంచ్ పదవిని ఎన్నికల్లో ఏకగ్రీవం చేశారు.5 వ వార్డు సభ్యుడు రామలింగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ వార్డుకు ఈనెల 19న ఎన్నికలు జరిగాయి.ఇందులో ముందు మాట ఒప్పందం ప్రకారం కాకుండా మరో వర్గానికి చెందిన నాయకుడు తన మద్దతు దారుడు ఆవుల ఓబులేసు ను పోటీలో నిలబెట్టి 60 కోట్ల మెజారిటీతో గెలిపించుకున్నారు. వైసిపి మద్దతులో పోటీ చేసిన ఐదో వార్డు సభ్యురాలు స్వర్ణలతకు కేవలం ఒక్క ఓటు మాత్రమే వచ్చింది. దీంతో వైసిపి వర్గంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. వారి రాజీనామా పత్రాలను అందుకున్న చాగలమర్రి ఎంపీడీవో గారు మాట్లాడుతూ వార్డు సభ్యుల రాజీనామా పత్రాలను తాము జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని వెల్లడించారు.

## కెసిఆర్ గీసిన గీతను దాటేది లేదు

**జనగామ** జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న రాజయ్యకు పార్టీ శ్రేణులు బాధాతప్త హృదయాలతో స్వాగతం పలికారు. కార్యకర్తలను చూసి ఎమ్మెల్యే రాజయ్య బోరున విలపించారు.

రాజయ్య మాట్లాడుతూ కెసిఆర్ గీసిన గీతను దాటేది లేదు. బీఆర్ఎస్ లో చేరినప్పటి నుండి కేసీఆర్కు వీర విధేయుడిగా ఉన్నా. 15 సంవత్సరాల రాజకీయ రాజకీయ అనుభవం, అధికార కాంగ్రెస్ పార్టీకి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి తెలంగాణ కోసం రాజీనామా చేశా. స్థాయికి తగ్గకుండా ఉన్నత స్థానం కల్పిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. దళిత బందుకు 1100 మందికి వచ్చే విధంగా సిఫారసు చేశా. ఘనుపూర్ ప్రజల మధ్య నా జీవితం ప్రజల కోసమే పని చస్తానని అన్నారు...

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చిరంజీవి, పవన్ కళ్యాణ్ యూత్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆపద్బాంధవ బ్లడ్ బ్యాంకులో చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన చేసిన దాతలకు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సర్టిఫికెట్స్ అందించారు. చిరు ఫ్యాన్స్,పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా గెలుపుకు కృషి చేయాలి

**కాకినాడ** 2024 ఎన్నికల్లో వైసిపి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాకినాడ లో గల డి -కన్వెన్షన్ హాల్లో కాకినాడ సిటీ నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత ఇటీవల మరణించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ బందన హరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల పదవులు పొందిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ అబ్జర్వర్ అద్దంకి ముక్తేశ్వరరావు, జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ మల్లిక్ , రావూరి వెంకటేశ్వర్లరావు లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 9న మెగా లోక్ ఆదాలత్

**గూడూరు** సెప్టెంబర్ 9వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ ఆదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని గూడూరు 7 వ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం పోలీస్ అధికారులను ఆదేశించారు. గూడూరు పట్టణంలోని కోర్టు హాల్లో మెగా లోక్ అదాలత్ పై డివిజన్ లోని పోలీస్ అధికారులతో ఏడవ అదనపు జిల్లా జడ్జ్ షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం సమావేశం నిర్వహించారు స్టేషన్ల వారీగా పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలపై సమీక్షించారు సెప్టెంబర్ 9వ తేదీన జరిగే లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు ఈ సమావేశంలో సబ్ జడ్జ్ సులోచన రాణి ,డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి , లాయర్ గోపికృష్ణ ,సిఐలు మరియు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు .

## డ్వాక్రా మహిళలతో ఎమ్మెల్యే కన్నబాబు భేటీ

**కాకినాడ** జగనన్న ప్రభుత్వంలో మహిళలకే పెద్ద పీట అని మహిళా సంఘాలతో ఆత్మీయ సమావేశం లో మాజీ మంత్రి ,జిల్లా వైకాపా అధ్యక్షులు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. కాకినాడ వైద్య నగర్ లో గల ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో రూరల్ నియోజకవర్గం డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే కన్నబాబు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళలకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకే అధిక ప్రాధాన్యతలిచ్చి ఒక అన్నగా వారికి అండగా జగనన్న నిలిచారని తెలిపారు. విద్యా దీవెన, అమ్మ ఒడి, ఆసరా, చేయూత, డ్వాక్రా సున్నా వడ్డీ అనేక పథకాలు మహిళల ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. చంద్రబాబు ఎల్లో మీడియా మాటలు మహిళలు నమ్మొద్దు అని సూచించారు. గత నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం వల్ల మీకు మేలు జరిగితే వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి పట్టం కట్టాలని స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, ఎంపీపీలు గోపిశెట్టి పద్మజ బాబ్జి, పెంకే శ్రీ లక్ష్మి సత్తిబాబు, జడ్పీటీసీలు యాళ్ల సుబ్బారావు, నురుకుర్తి రామకృష్ణ కిట్టు, స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, స్టేట్ శెట్టిబలిజి కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి ప్రభాకర్ రావు, సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ కార్పొరేటర్లు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలకు హద్దులు చూపాలని ఆందోళన

అనంతపురం రజకులకుప్రభుత్వంఇళ్ల నిర్మాణం కోసం పట్టాలిచ్చిన స్థలాలకు హద్దులు చూపాలని కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా పెద్దవడుగూరుస్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ పట్టాలిచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికీ హద్దులు చూపలేదన్నారు. వెంటనే హద్దులు చూపడంతోపాటు ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, మండల నాయకులు కుళ్లాయిస్వామి, శంకర, నాగేంద్ర, రంగనాయకులు, ఈశ్వరమ్మ, పెద్దక్క, వెంకలక్ష్మి, నరసింహులు, సంకప్ప, రామాంజనేయులు తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ అంటూ కవిత దొంగ దీక్ష

### - బీఆర్ఎస్ పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదు
### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి

**జగిత్యాల** లిక్కర్ స్కాంలో పీకల్లోతూ అవినీతిలో కూరుకుపోయిన ముఖ్యమంత్రి తనయ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళల దృష్టిని మళ్లించడానికి చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే భేషరుతుగా మద్దతిస్తామంటూ 18 పార్టీల మద్దతు కూడగట్టి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర దొంగ దీక్ష చేసిన కవిత నిన్న ముఖ్యమంత్రి త్వరలో జరుగనున్న ఎన్నికల్లో 115 సీట్ల టికెట్ కేటాయింపులో 33% రిజర్వేషన్ ఎందుకు పాటించలేదని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి విమర్శించారు. మంగళవారంజగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి కూడా మహిళలు అంటే గౌరవం లేదని కేవలం మహిళల ఓట్ల కోసమే 33% రిజర్వేషన్ అంటూ రాజకీయం చేస్తున్నారని అందుకే మొదటిసారి కెసిఆర్ క్యాభినెట్ లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరన్నారు.

గత ఎన్నికల్లో నలుగురు మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చి 33% రిజర్వేషన్ కల్పించాలని బీజేపీని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ కవిత తన తండ్రిని ఎందుకు ఒప్పించలేక ఏడుగురికి మాత్రమే అవకాశం కల్పించడం మహిళా స్ఫూర్తికి తూట్లు పొడవడమే అన్నారు. సామాజిక తెలంగాణ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టిన బీఆర్ఎస్ పార్టీ 56% ఉన్న బీసీలకు 23 టికెట్లు ఇవ్వడం ఒక్క శాతం కంటే తక్కువగా ఉన్న వెలమ సామాజిక వర్గానికి 11సీట్లు ఇవ్వడం 6% ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 40 సీట్లు కేటాయించడం సామాజిక తెలంగాణా ఎలా అవుతుందని ప్రశ్నించారు.

గత రెండు సంవత్సరాల క్రితం మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేసిన బీసీ మంత్రి ఈటెల రాజేందర్ స్థానంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పట్నం మహేందర్ రెడ్డిని క్యాభినెట్లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించడం బీసీ సామాజిక వర్గాన్ని అవమానించడమేనని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యం అని ఇందుకు నిదర్శనం మోడీగారి క్యాభినెట్లో 12 మంది ఎస్సీ మంత్రులు 8 మంది ఎస్టీ మంత్రులు ఉన్నారని దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారని అన్నారు.బిఆరెస్ పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదని అందుకే గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శంకర్ నాయక్, పాడి కౌశిక్ రెడ్డి, తాటికొండ రాజయ్య, దుర్గం చిన్నయ్య, వనమా రాఘవ లాంటి వారు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు..ఈ సమావేశంలో బీజేపీ నాయకురాళ్లు సాంబారి లక్ష్మి, ఎలుగేటి లావణ్య, సబిత, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నేతలకు గాయాలు

**మెదక్** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని బైపాస్ వద్ద కారు, బొలెరో వ్యాన్ ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు బిఆర్ఎస్ పార్టీ తరపున టికెట్ ఖరారైన సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి హైదరాబాదు వెళ్తున్న సిరికొండ మండలం , రావుట్ల గ్రామానికి చెందిన నాయకులకు ప్రమాదంలో గాయలు అయ్యాయి.చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.బాధితులు రావుట్ల సర్పంచ్ భర్త రాజిరెడ్డి, అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులుగా గుర్తించారు.

# ఓటు ఎవరికేసిన నేనే గెలుస్తా

నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. నోటాకు ఓటు వేసినా కారు గుర్తుకు ఓటేసినా హస్తం గుర్తుకు ఓటేసినా తానే గెలుస్తానంటూ చెప్పుకొచ్చారు అర్వింద్. ఎవ్వరికి ఓటేసినా బీజేపీనే గెలుస్తుందని మళ్లీ మోదీనే వస్తారంటూ సంచలన వ్యా?్యలు చేశారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీటింగ్‌లో ధర్మపురి అర్వింద్ ఈ కామెంట్లు చేశారు. కాగా ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీఎం ఆవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా 5 కోట్ల ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చామని తెలిపిన అర్వింద్ ఇప్పటికే మూడున్నర కోట్ల ఇళ్లు నిర్మించామని పేర్కొన్నారు. మరో 50 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చే విషయంలో కేసీఆర్ సర్కారు చాలా వెనుకబడిందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో.. పేదలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింలను కేసీఆర్ ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రకటించిన లిస్ట్‌లో కేవలం ముగ్గురు ముస్లింలకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చారన్నారు. 14 శాతం ఓటర్లున్న ముస్లింలకు ముస్లిం బంధు ఎందుకు ఇవ్వరంటూ అర్వింద్ ప్రశ్నించారు. బీజేపీకి ఓటు వద్దనుకుంటే నోటాకు వేయాలని అర్వింద్ సూచించారు. మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలకు భద్రత పెరిగిందని అర్వింద్ చెప్పుకొచ్చారు. బీజేపీకి ముస్లింల ఓట్లు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని అర్వింద్ పేర్కొన్నారు. గజ్వేల్‌లో ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, ఎంఐఎం దోస్తీతో ముస్లిం మైనారిటీలకే నష్టమని చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్యేలను కాదు కేసీఆర్‌ను చూసే ఓటు

మాత్రమే టిక్కెట్లు నిరాకరించారు. అప్పుడు కేసీఆర్ అనుకున్న వ్యూహం ఎమ్మెల్యేల్ని కాదు కేసీఆర్ ను చూసి ఓటేయాలని ప్రజలు అనుకోవడం. ఆ ప్లాన్ సక్సెస్ అయింది. ఇప్పుడు కూడా అదే ప్లాన్ అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి బీఆర్ఎస్ అభ్యర్థులపై చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ప్లై ఫేసులతో కేసీఆర్ రంగంలోకి దిగుతారని చాలా మంది అనుకున్నారు. కానీ లిస్ట్ చూస్తే మొత్తం వారే. గత పదేళ్లుగా ఎమ్మెల్యేలుగా ఉన్న వారే ఈ సారీ పోటీ పడుతున్నారు. వారిపై నియోజకవర్గాల్లో ఉన్న వ్యతిరేకత వారి వ్యవహారశైలిపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉందని స్పష్టమైన సూచనలు కనిపిస్తున్నాయి. అయినా కేసీఆర్ వారిని మార్చేందుకు కేసీఆర్ ఆసక్తి చూపలేదు.

### ప్రజల్లోనే కాదు..క్యాడర్ లోనూ వ్యతిరేకత

పదేళ్లుగా ఉన్న ఎమ్మెల్యేలపై ప్రజాగ్రహం తీవ్రంగా ఉంటుంది. అందులో డౌట్ లేదు. 2018లోనే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు ప్రజా వ్యతిరేకత ఎదురయింది. తిరుగులేని అధికారంతో ఎమ్మెల్యేలు చివరికి దళిత బంధు నిధుల్లోనూ వాటాలా తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకరు ఇద్దరు కాదు దాదాపుగా ఎమ్మెల్యేలంతా ఇలాంటి దందాలు లెక్కలేనన్ని చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అందర్నీ మార్చలేక కొందర్ని మార్చితే ఎదురయ్యే సమస్యలను తట్టుకోలేక కేసీఆర్ మార్చామని చెప్పుకోవడానికన్నట్లుగా ఏడుగుర్ని మర్చినట్లుగా రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. వారే అభ్యర్థులు అయితే కేసీఆర్ ను అభ్యర్థిగా చూసి ఓట్లేస్తారని బీఆర్ఎస్ వ్యూహం రచించిందని రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### పార్టీ నేతలు జారి పోకుండా చూసుకోగలరా?

మైనంపల్లికి సీటు ఖరారు చేసినప్పటికీ.. ప్రకటన చేయక ముందే తిరుమలలో నేరుగా హరీష్ రావుపై విరుచుకపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయినప్పటికీ జాబితాలో మైనంపల్లి పేరు ఉంది. ఆయన పేరు హోల్డ్ లో పెట్టలేదు. ఆయన రెండు టిక్కెట్ల కోసం కాంగ్రెస్ తో మాట్లాడుకుని విమర్శలు చేశారని ప్రచారం జోరుగా సాగుతున్నా చర్యలు తీసుకోలేని పరిస్థితి. అదే సమయంలో పార్టీ కోసం పదేళ్లుగా కష్టపడుతున్న క్యాడర్ ఇంకా ఈ నేతల్ని భరిస్తారా మీమాంస కూడా ఉంది .ఎందుకంటే చాలా నియోజకవర్గాల్లో గ్రూపులు ఉన్నాయి. వాటిని సర్దుబాటు చేయడం సాధ్యం కాక చాలా వరకూ అలా వదిలేశారు. ఇప్పుడా ప్రభావం ఎలా ఉంటుందనేది ముందు ముందు తెలుస్తుంది. 2018లోలా కాదు ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ రూపంలో నేతలకు రెండు ఆప్షన్లు ఉన్నాయి. టిక్కెట్లు దక్కని వారు ఆ పార్టీల్లోకి వెళ్తారు. తమకు నచ్చిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చినందున క్యాడర్ కూడా వెళ్లవచ్చు. మైనంపల్లి లాంటి టిక్కెట్లు పొందిన వారూ వెళ్తే బీఆర్ఎస్ సెంటిమెంట్ పూర్తిగా దెబ్బతింటుంది.

# ఢిల్లీకి చంద్రబాబు

సీఈసీ దృష్టికి తీసుకెళ్లనున్నారు. టీడీపీ అనుకూల ఓట్లు తొలగించడంపై ప్రధానంగా ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించిన సాక్ష్యాలను కూడా సీఈసీకి అందజేయనున్నారు. టీడీపీ నేతల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవట్లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తుండటంతో ఈ విషయాన్ని కూడా ప్రస్తావించనున్నారు. అక్రమాలు నివారించటంతో పాటు బాధ్యులైన ప్రతి అధికారిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని సీఈసీని చంద్రబాబు కోరనున్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్ పరిధిలోనే ఉండాలన్న నిబంధన ఉన్నా పట్టించుకోడం లేదని టీడీపీ అంటోంది. ఉద్దేశపూర్వకంగానే అనేక చోట్లకు మార్చేస్తున్నారని ఆరోపిస్తోంది. పెద్ద సంఖ్యలో దొంగ ఓట్లను నకిలీ డోర్ నంబర్లు, నకిలీ చిరునామాలతో ఓటర్ల జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గాల వారీగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు పంపాలని నిర్ణయించారు. మరోవైపు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీరామారావు వందో జయంతి సందర్భంగా ఈ నెల 28న ఢిల్లీలో ఆయన స్మృత్యర్థం ప్రత్యేక నాణేలను విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే యోచనలో చంద్రబాబు ఉన్నాట్లు తెలుస్తోంది. అదే రోజు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిని ఆయన కలిసే అవకాశం ఉంది అంటున్నారు. అపాయింట్మెంట్ కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ పంపారు.

# కవితపై షర్మిల ఫైర్

జరుగుతున్నా, మీ పోలీసులు మహిళా రైతులకు బేడీలు వేసినా, స్టేషన్ లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించినా మీకు పట్టదంటూ ఫైర్ అయ్యారు. మీ దృష్టిలో మహిళలు వ్రతాలు చేసుకోవడానికి, ఓటు బ్యాంకుగా మాత్రమే పనికొస్తారు కానీ రాజకీయాలకు కాదు అంటూ తెలిపారు. నిజంగా మీకు మహిళా రిజర్వేషన్లపై గౌరవం ఉంటే సార్వత్రిక ఎన్నికల్లో 33 శాతం అమలు చేయించాలన్నారు. సిట్టింగులకు ఇచ్చిన సీట్లలో 33 స్థానాలు మహిళా అభ్యర్థులకు అవకాశం ఇప్పించి కవితమ్మ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు.

## దక్షిణాఫ్రికాలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం

హారతి ఇచ్చి ప్రధాని మోదీకి ఆ బాలుడు స్వాగతం పలకడంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మోదీకి స్వాగతం పలికిన వారిలో ఆ బాలుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మోదీ మా హీరో, అద్భుతమైన నేత అంటూ ప్రవాస భారతీయులు నినాదాలు చేశారు. ప్రధాని మోదీకి పనిలో ఎదురయ్యే అన్ని అడ్డంకులు తొలగిపోవాలని భారతీయ కమ్యూనిటీకి చెందిన ఓ సభ్యుడు ఆకాంక్షించారు. జోహన్నెస్‌బర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యురాలు, యాషికా సింగ్ దక్షిణాఫ్రికాలో ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు 'రాఖీ థాలీ'ని సిద్ధం చేశారు. అందులో మొదటి రాఖీ గణేశుడి ఆకారంలో ఉంది. ప్రధాని మోదీకి ఈ సదస్సులో ఎలాంటి అడ్డంకులు కలగకూడదని, అవాంతరాలు తొలగిపోవాలని ప్రార్థించారు. రెండవ రాఖీ కూర్మావతారం ఆకారంలో కనిపించింది. ప్రధాని తమకు సోదరుడు అని, రక్షణ కోసం కట్టే రాఖీలు తెచ్చామన్నారు.

### బ్రిక్స్ సమావేశాలకు రష్యా అధినేత గైర్హాజరు

ఆగస్టు 22- 24 వరకు దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్ వేదికగా 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు జరగనున్నాయి. బ్రిక్స్ దేశాధినేతలు 2019 తర్వాత నేరుగా హాజరవుతున్న తొలి సమావేశం ఇది. ఈ సదస్సు పూర్తి చేసుకుని ప్రధాని మోదీ గ్రీస్ పర్యటనకు వెళ్లనున్నారు. అయితే బ్రిక్స్ సమ్మిట్ కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరు కావడం లేదు. ఆయనకు బదులుగా రష్యా దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ సదస్సులో పాల్గొంటారని ఓ ప్రకటనలో తెలిపారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, ప్రధాని మోదీ ప్రత్యేకంగా భేటీ అవుతారా అనే విషయంపై స్పష్టత లేదు.

## ఏపీసీసీ కార్యాలయంలో సంబరాలు

**విజయవాడ** కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డి సీడబ్ల్యూ సీకి ఎంపికైన సందర్భంగా ఆ పార్టీ బీసీ నాయకుల ఆధ్వ ర్యంలో విజయవాడ ఆంధ్రరత్న భవన్ ఆవరణలో సంబరా లు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయి లు పంచుకొని, డప్పు వాయిద్యాలతో సంబరాలు జరిపారు.
అనంతరం ఏపీసిసి అధ్య క్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దర్శిలో దళిత సామాజిక వర్గానికి చెందిన వితంతువుపై జరిగిన దాడి అమానుషమన్నారు.ఓ వైపు రాష్ట్ర మంతటా 77వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలు జరుపుకుంటే మరో వైపు మహిళను దారుణంగా హింసిం చడం, బంధిం చడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

# కమ్యూనిస్టులకు కేసీఆర్ వ్యూహాలు కనువిప్పు కావాలి

దోస్తీకి కేసీఆర్ విముఖత చూపినట్లేనని తెలుస్తోంది. అయితే మునుగోడు బైపోల్ నేపథ్యంలో వామపక్షాలతో కలిసి నడిచిన కేసీఆర్ వచ్చే సార్వాత్రిక ఎన్నికల్లో కూడా తమ బంధం ఇలాగే ఉంటుందని ప్రకటించినను నేడు దోస్తానాకు చరమగీతం పాడడం కేసీఅర్ అవకాశవాధ రాజకీయాలను బహిర్గతం చేసిందని దీనితో కమ్యునిస్టు పార్టీలు గుణపాఠం నేర్చుకోవాలని ప్రజలు కోరుచున్నారు. అవినీతిలో పీకల దాక పూడుకు పోయిన కేసీఅర్ తో జతకట్టడంతో కమ్యునిస్టులపై ప్రజల్లో చులకన భావం ఏర్పడిందని, అవినీతి అక్రమాలపై కటువుగా ఉండే కమ్యునిస్టులు అవినీతిలో పీకల వరకు కూరుకు పోయిన కేసీఅర్ తో జతకట్టి అన్యాయాలపై ఎలా పోరాటాలు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవసరానికి వాడుకొని కావలసిన లబ్ది పొందిన తర్వాత రెండింటికి చెడిన రేవడిగా మార్చడంలో కేసీఅర్ కు మించినోళ్ళు లేరనే విషయం మరోసారి వామపక్షలకు ఎదురైందనే వార్తలు గుప్పు మంటున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కునంనేని సాంబశివరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్ కు మద్దతు తెలిపాం, కాని కేసీఆర్ మాత్రం తమను అవసరనికి వాడుకున్నారని వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. రాజకీయాల్లో కూడా మోసం చేసేవారు ఉంటారని కేసిఆర్ ద్వారా మరోసారి రుజువైందని ఆయన చెప్పుకొచ్చారు. సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తాము కేసీఆర్ పై ఆధారపడి లేమని, అవసరమైతే పోటీ చేయడానికి తాము సిద్దమే అని చెప్పుకొచ్చారు. దీంతో ప్రస్తుతం వామపక్షాల దారి ఎటువైపు అనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వామపక్షలకు బలమైన క్యాడర్ ఉంది. దీంతో ఈ జిల్లాల్లో సత్తా చాటలంటే వామపక్షాల దోస్తీ ఎంతైనా అవసరమనేది కొందరు చెప్పే మాట. ఈ నేపథ్యంలో బీజేపీ లేదా కాంగ్రెస్ పార్టీలు వామపక్షాలతో కలిసి నడిచేందుకు సిద్దమవుతయా లేక ఎవరికి వారే అన్నట్లుగా ఎన్నికల బరిలో దిగుతాయా అనేది వేచి చూడాల్సిందే.

# గన్నవరం నడిబొడ్డున శపథం

పాదయాత్ర చేసుకోమని చెప్పాం. కానీ ఈ లోకేష్ యువగళం పాదయాత్ర మొదలుపెట్టిన వెంటనే జగన్ గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. పోలీసుల్ని పంపాడు మనం తగ్గేదేలేదు అన్నాం. మైక్, వెహికల్ లాక్కున్నాడు. మా తాత ఎన్టీఆర్ గారి గొంతు ఇది. ఆపే మగాడు పుట్టలేదు, పుట్టడు. గుడ్లు, రాళ్ళు వెయ్యమని పిల్ల సైకోలని పంపాడు. మన వాళ్లు ఆమ్లెట్ వేసి పంపారు. ఇప్పుడు మళ్లీ ఫ్లెక్సీ కట్టనివ్వం, బ్యానర్లు చింపుతాం, సెక్యూరిటీ ఇవ్వం అంటున్నారు సన్నాసులు. బ్రదర్ జగన్ భయం నా బ్లడ్ లో లేదు. అడ్డు వస్తే తొక్కుకుంటూ పోతాం. తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన విశ్వవిఖ్యాత స్వర్గీయ ఎన్టీఆర్ గారు జన్మించిన గడ్డ కృష్ణా జిల్లా. ప్రకాశం బ్యారేజీ గేట్లన్నీ ఒకేసారి ఎత్తినట్టు యువగళం జన ప్రవాహంలా పొంగింది. కృష్ణా జిల్లా మనవడిగా, అల్లుడిగా ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం" అని నారా లోకేశ్ మాట్లాడారు.

### పిల్ల సైకోకి షాక్ ట్రీట్మెంట్ ఇప్పిస్తా

"గొప్ప చరిత్ర ఉన్న గన్నవరంలో మేం చేసిన తప్పు వలన ఒక పిల్ల సైకో ఎమ్మెల్యే అయ్యాడు. ఈ పిల్ల సైకో మహా నటుడు. నేను మంత్రిగా ఉన్నప్పుడు సార్ సార్ అంటూ ఛాంబర్ కి వచ్చి నిలబడేవాడు. గౌరవంగా కూర్చోమన్నా నిలబడే ఉండేవాడు. ఈ పిల్ల సైకో పార్టీని వదిలిపెట్టి పోయాడు. 2012 సన్న బియ్యం సన్నాసి పోవడంతో సగం దరిద్రం పోయింది. ఇంకో సగం 2019 లో పిల్ల సైకో పోవడంతో పార్టీకి పట్టిన దరిద్రం పూర్తిగా పోయింది. ఈ పిల్ల సైకో పెద్ద తప్పు చేసాడు. దేవాలయం లాంటి గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి చేసి తగలబెట్టాడు. గెలిపించిన క్యాడర్ పైనే కేసులు పెట్టించాడు. పార్టీ మారి పిల్ల సైకో పీకింది ఏమైనా ఉందా అంటే ఏమి లేదు. పెద్ద సైకోని ఆదర్శంగా తీసుకోని దోచుకుంటున్నాడు. పిల్ల సైకో నువ్వు భయంతో బతికే రోజులు దగ్గర్లో ఉన్నాయి. పిల్ల సైకో కి కరెంట్ షాక్ ట్రీట్మెంట్ నేను ఇస్తా. గన్నవరంలో గెలిచేది టిడిపి నే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేది టీడీపీనే. గత ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా లో 14 సీట్లు వైసీపీకి ఇచ్చారు. జగన్ చేసింది ఏంటి చేతిలో చిప్ప పెట్టాడు. ఉమ్మడి కృష్ణా జిల్లా లో 16 కి 16 సీట్లు టీడీపీకి ఇవ్వండి. మేం గెలిచిన వెంటనే చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి నాగార్జున సాగర్ కాలువల ద్వారా గోదావరి జలాలను తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ నియోజకవర్గ సాగుకి అందజేస్తాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

## టిక్కెట్టు దక్కని వారి చూపు పక్క పార్టీల వైపు

119 స్థానాలకు గాను నాలుగు స్థానాలు మినహా మిగిలిన 115 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో చోటు దక్కని అసమ్మతి నాయకులు భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసుకునే పనిలోఉన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నకిరేకల్ అసెంబ్లీ స్థానానికి వేముల వీరేశం టికెట్ ను ఆశించగా చిరుమర్తి లింగయ్యకు బీఆర్ఎస్ టిక్కెట్టుపై పోటీ చేసే అవకాశం దక్కింది. చిరుమర్తి లింగయ్యకు టిక్కెట్టు దక్కడంతో వేముల వీరేశం నిన్న తన అనుచరులతో సమావేశమై నకిరేకల్ నుండి పోటీ చేసేందుకు వీరేశం రంగం సిద్దం చేసుకుంటున్నట్టుగా చెప్పారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వీరేశం ప్రయత్నిస్తుండగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. వీరేశం చేరికకు వెంకట్ రెడ్డి సానుకూలంగా ఉంటే ఇబ్బందులు ఉండేవి కావనే ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో సాగుతుంది. అయితే వీరేశం ఏ పార్టీ నుండి పోటీ చేస్తారనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. అలాగే హైదరాబాద్ ఉప్పల్ సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి బీఆర్ఎస్ జాబితాలో చోటు దక్కలేదు. ఉప్పల్ అసెంబ్లీ స్థానం నుండి బండారు లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ బాస్ టిక్కెట్టు కేటాయించాడు అయితే ఉప్పల్ అసెంబ్లీ స్థానం నుండి జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు పోటీ చేయాలని భావించారు. కానీ బొంతు రామ్మోహన్ రావును కాదని బండారు లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్టు కేటాయించింది. చివరి దశలో భేతి సుభాష్ రెడ్డి, బొంతు రామ్మోహన్ రావులు కలిసిపోయారు. తమ ఇద్దరిలో ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా ఇబ్బంది లేదని ఎమ్మెల్సీ కవితకు చెప్పారు. కానీ లక్ష్మారెడ్డికి టిక్కెట్టు ఇవ్వవద్దని కోరారు. కానీ పార్టీ నాయకత్వం లక్ష్మారెడ్డికే టిక్కెట్టు ఇచ్చింది. టిక్కెట్టు దక్కకపోవడంతో భేతి సుభాష్ రెడ్డి ఇంటికి ఆయన అనుచరులు వస్తున్నారు. భేతి సుభాష్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.ఇదిలాఉంటే అంబర్ పేట అసెంబ్లీ స్థానం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కు బీఆర్ఎస్ నాయకత్వం టిక్కెట్టు కేటాయించింది. అయితే కాలేరు వెంకటేష్ కు టిక్కెట్టు ఇవ్వవద్దని స్థానిక బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి కూడా తీసుకువెళ్ళారు. అయినను పార్టీ నాయకత్వం వాటిని పట్టించుకోక పోగా కాలేరు వెంకటేష్ కు టిక్కెట్టు కేటాయించింది. దీంతో అంబర్ పేట బీఅర్ఎస్ నాయకులు ఎడ్ల సుధాకర్ రెడ్డి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాలేరు వెంకటేష్ కు సహకరించబోమని తేల్చి చెప్పారు. పెద్దపల్లి అసెంబ్లీ స్థానం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి బీఆర్ఎస్ మరోసారి టిక్కెట్టు కేటాయించింది. దీంతో ఈ స్థానం నుండి టిక్కెట్టు ఆశించిన నల్ల మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ కు టిక్కెట్టు దక్కలేదు. దీంతో ఆమె భర్త కాంగ్రెస్ లో చేరారు. రేఖా నాయక్ కూడ కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని సమాచారం. ఇక ముందు ముందు అసమ్మతి జ్వాలలు ఎంత వరకు దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

# అద్భుత దృశ్యం..

# పిల్లలతో వీక్షణం

విద్యార్థులకు ఈ ప్రయోగంపై అవగాహన కలిగించేందుకు ప్రయత్నించాలని ఇస్రో కోరింది. దీంతో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులేస్తున్నాయి. సాయంత్రం 6 గంటల 4 నిమిషాలకు చంద్రుడిపై చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్ దిగే అద్భుత దృశ్యాన్ని తమ రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు లైవ్ ద్వారా చూపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా విద్యాసంస్థలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, కాలేజీల్లో చంద్రయాన్ ల్యాండింగ్ దృశ్యాల్ని ప్రత్యక్షప్రసారం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.

ఈ అద్భుతాన్ని తెలంగాణలోని ప్రతీ విద్యార్థి చూడాలని, అందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, కాలేజీలలో లైవ్ స్ట్రీమింగ్ కు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖకు సూచించింది. ఈ మేరకు డీఈవోలు, ప్రిన్సిపల్స్ కు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తెలంగాణ విద్యా ఛానెల్స్ టీశాట్, నిపుణలో లైవ్ టెలికాస్ట్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక స్క్రీన్లు, ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు చంద్రయాన్ ల్యాండింగ్ దృశ్యాల్ని చూపిస్తామని అధికారులు తెలిపారు. చంద్రయాన్-3 ల్యాండింగ్ ను లైవ్ లో అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసింది.
విద్యార్థులు, యువత దీనిని చూడాలని విజ్ఞప్తి చేసింది. చంద్రయాన్-3 సేఫ్ ల్యాండింగ్ కోసం ప్రార్థించాలని దేశ ప్రజలను కోరింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ప్రతిపక్షాలపై హరీష్ ఫైర్

అభ్యర్థుల పేర్లు ఖరారు అయిన వారికి మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీట్లను అమ్ముకుంటుందని విమర్శించారు. బిజెపికి క్యాడర్ లేదని, కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు బీఆర్ఎస్ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఆసరా పింఛన్ పెంపును మెదక్ జిల్లా నుంచి సీఎం ప్రారంభిస్తారని అన్నారు. దివ్యాంగులకు ఆసరా పింఛన్ 4,016 రూపాయలకు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి నేతలది మేకపోతు గాంభీర్యం అని, వారికి ప్రజల్లో బలం లేదని మంత్రి హరీష్ రావు అన్నారు. వారికి ప్రజల్లో బలం లేదని ప్రజా మద్దతు ఉన్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని మంత్రి హరీష్ తెలిపారు. కేవలం సోషల్ మీడియాలో, గాంధీభవన్ లో వాళ్ల పార్టీ ఆఫీసులల్లో మాత్రమే కాంగ్రెస్, బిజెపి నేతలకు బలం ఉందని సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీకి లీడర్లు లేరు బిజెపి పార్టీకి క్యాడర్ లేదు బీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదన్నారు.ముచ్చటగా మూడోసారి తాము విజయం సాధిస్తామని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని చెప్పారు. టికెట్లకు దరఖాస్తు తీసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులను తేల్చేందుకు అప్లికేషన్ తీసుకుంటున్నారని తెలియజేశారు. అభ్యర్థుల కోసం అప్లికేషన్లను అమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ రేపు రాష్ట్రాన్ని కూడా అమ్ముతుందని ఎద్దేవా చేశారు. ఇలాంటి వాళ్లు ప్రజలకు న్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 30 నుంచి 40 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు అభ్యర్థులే లేరన్నారు. అందుకే అభ్యర్థుల వేట కోసం డబ్బులు తీసుకొని దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఏం చెప్పింది? అధికారంలోకి వచ్చాక ఏం చేస్తుందో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్కడ కరెంట్ పరిస్థితి ఎలా ఉంది? రైతుల పరిస్థితి ఎలా ఉంది? కర్ణాటకలో ఏం జరుగుతుందో అందరికీ తెలుస్తుందని విమర్శించారు. ఓడ దాటే వరకు ఓడ మల్లప్ప, దాటాకపోవడం వల్లప్ప అనేలా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని విమర్శించారు. బీఆర్ఎస్, బిజెపి మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమానేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో సినిమా చూపించేది ప్రజలే అని సినిమా చూసేది మాత్రం టిఆర్ఎస్ పార్టీ నేతలని బిజెపి నేత ఈటెల రాజేందర్ మంత్రి కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ పై సంపూర్ణ విశ్వాసం ఉందని వరుసగా మూడోసారి గెలిపిస్తారని మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ మరోసారి సీఎం పీఠంపై కూర్చుంటారని హరీష్ రావు చెప్పుకొచ్చారు.

## మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కర్నూలు** మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడంతోపాటు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టరు ఇక్బాల్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.×మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మైనారిటీలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పారసీల సమస్యల వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమిషన్ డాక్టరు కె.ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు.×రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టరు ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీలకు సంబంధించిన సమస్యలను స్వీకరించి వాటిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, అర్జీదారునికి న్యాయం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం మంగళగిరి లో మైనారిటీ కమిషన్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మైనారిటీస్ జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో మైనారిటీలు ఎక్కువ శాతం ఉన్నారని, వారి నుంచి అర్జీలను స్వీకరించేందుకు తీర్మానించుకుని జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు డి.హబిబుల్లా, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారులు ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ రోజు కమిషన్ సుమారు 37 గ్రీవెన్స్ లు స్వీకరించిందని, వాటిని సంబంధిత అధికారులకు పంపించి వారి నుంచి రిపోర్ట్స్ తెప్పించుకొని వారికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల శ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేస్తుందని, వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, వాటి పట్ల మైనార్టీలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వారికి పథకాల లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చెయ్యాలని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులను మైనారిటీ కమిషన్ ఛైర్మన్ కోరారు.×జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఛైర్మన్ సిబ్బందితో సహా జిల్లాలో పర్యటించి మైనార్టీల సమస్యలు తెలుసుకోవడానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ముస్లిం, మైనారిటీల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు, చర్చి ఆస్తులు గానీ, దేవాదాయ భూములు కానీ ఏ మతానికి చెందిన ఆస్తులు కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## హవాయి ద్వీపంలో కార్చిచ్చు..పెను విషాదం

**- సుమారు 800 మంది మిస్సింగ్**

**లహైనా :** అమెరికా ద్వీపమైన హవాయిలో కార్చిచ్చుపెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఆ భారీ దావానలం ధాటికి ఆ ద్వీపంలోని లహైనా పట్టణంలో అనూహ్యమైన విధ్వంసం చోటుచేసుకున్నది. రాత్రికి రాత్రే వచ్చిన ఆ కార్చిచ్చులో వందల సంఖ్యలో ఇండ్లు కాలిపోయాయి. అనేక బిల్డింగ్‌లు ధ్వంసం అయ్యాయి. అయితే ఆ ప్రమాదంలో సుమారు 800 మంది మిస్సింగ్ అయినట్లు కూడా తెలుస్తోంది.
ఆ అగ్నికీలల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో చాలా మంది సముద్రంలో దూకారు. కొందరు కార్లలోనే కాలిపోయారు. కొందరు ఆచూకీ లేకుండాపోయారు.ఇప్పటి వరకు ఇంకా 800 మంది లెక్క దొరకడం లేదని అధికారులు చెబుతున్నారు. మవాయి మేయర్ రిచర్డ్ బిస్సేన్ ప్రకారం 850 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. అయితే అధ్యక్షుడు బైడెన్ పర్యటన సందర్భంగా సోమవారం వైట్‌హౌజ్ కూడా ఓ ప్రకటన చేసింది. శ్వేతసౌధం సెక్యూర్టీ అడ్వైజర్ ప్రకారం సుమారు 500 నుంచి 800 మంది వరకు మిస్సింగ్ జాబితాలో ఉన్నట్లు తెలిపారు. ఇక అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీ తమ జాబితాను కూడా రిలీజ్ చేసింది.

## దేవరకొండలో బిఆర్ఎస్ అసమ్మతి వర్గం భేటీ

**దేవరకొండ** దేవరకొండ నియోజకవర్గానికి రవీంద్ర కుమార్ కు బిఆర్ఎస్ టికెట్ కేటాయించడం పట్ల అసమ్మతి వర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. రవీంద్ర కుమార్ అహంకార వైఖరిని వివరిస్తూ నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. రవీంద్ర కుమార్ గెలుపు కోసం పనిచేసేదే లేదని అసమ్మతి వర్గం నాయకులు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ టికెట్టును దేవేందర్ నాయక్ కు ఇవ్వాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ మేరకు ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించిన దేవేందర్ నాయక్ నేతృత్వంలో అసమ్మతి వర్గం దేవరకొండ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. మన ఎమ్మెల్యే కదా అని పనుల మీద వెళ్లిన నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా రవీంద్ర కుమార్ అహంకార వైఖరిని ప్రదర్శిస్తారని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని నాయకుల అభిప్రాయాలను పట్టించుకోకుండా టికెట్టు కేటాయించడం పట్ల అసమ్మతి వర్గం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధుల, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుంటూ దేవేందర్ నాయక్ కు టికెట్ కేటాయించాలని అసమ్మతి వర్గం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ జాన్ యాదవ్ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత పార్టీ నేతలపై వసంత ఫైర్

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ మరోసారి సొంత పార్టీ నేతలపైనే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను అమెరికా వెళ్ళినప్పుడల్లా అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ అగ్ర నాయకత్వం తన పట్ల సానుకూలంగానే ఉందని చెప్పుకొచ్చారు. మైలవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని వచ్చారు. ఈ అమెరికా పర్యటనపై సొంత పార్టీనాయకులే లేనిపోని ఊహాగానాలు ప్రచారం చేశారని కృష్ణ ప్రసాద్ అంటున్నారు. వారందరికి కూడా తానే స్వయంగా పార్టీలో నామినేటెడ్ పదవులను కట్టబెట్టానని అన్నారు. రాజకీయాల్లో ఇవన్నీ కామన్ అని ఆయన వ్యాఖ్యానించారు. సొంత పార్టీలోనే ఇలాంటి పోకడలు ఉన్నాయని వాపోయారు. అయితే పార్టీ రాష్ట్ర నాయకత్వం మాత్రం తన నియోజకవర్గంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు తీసుకుంటున్నారని, తన పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా సానుకూలంగానే ఉన్నారని ఆయన వివరించారుఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యలు రాజకీయాన్ని మరోమారు వేడెక్కించాయి. మైలవరంలో అసంతృప్తవాదులపై శాసన సభ్యుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మైలవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, రైతులకు చెక్కుల పంపిణిలో వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో 175 మంది శాసన సభ్యుల్లో ఎటువంటి అవినీతికి పాల్పడని వారు ఎవరైన ఉంటే వాళ్ళల్లో తాను కూడా ఉన్నానని తెలిపారు.



# బర్త్‌డే బాయ్ చిరంజీవి

## - ప్రముఖుల నుంచి శుభాకాంక్షల వెల్లువ

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. 'స్వయంకృషితో చిరంజీవి అంచెలంచెలుగా ఎదిగారని చంద్రబాబు కొనియాడారు. సినీ పరిశ్రమ భవిష్యత్తు, సినీ కార్మికుల సంక్షేమాన్ని సదా కోరుకునే ఆయన.. నిండు నూరేళ్లు ఆరోగ్య, ఆనందాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. చిరు తనయుడు రామ్‌చరణ్ మెగాస్టార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. అంతే కాదు.. తన కూతురు క్లీంకారా తరఫున కూడా శుభాకాంక్షలు చెబుతున్నట్లు ట్వీట్ చేశారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు మా ప్రియమైప 'చిరుత' (చిరు తాత) అమితమైన ప్రేమతో' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. జన్మదిన శుభాకాంక్షలు బాబాయ్ అంటే దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు ట్వీట్ చేశారు. 'ఎప్పటికీ నువ్వు నా జగదేకవీరుడివే! భవిష్యత్తు మరిన్ని బ్లాక్‌బస్టర్స్ మీ సొంతం కావాలని ఆశిస్తున్నాను' అని అన్నారు. మా జగదేకవీరుడు చిరంజీవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ వైజయంతీ సంస్థ ట్వీట్ చేసింది. అలాగే ఎన్టీఆర్; అల్లు అర్జున్, సాయిధరమ్ తేజ్, వరుణ్ తేజ్, వెన్నెల కిశోర్, దర్శకుడు శ్రీను వైట్ల, గోపీచంద్ మలినేని, బాబీ, రత్నవేలు, వెంకీ కుడుముల, శ్రీవిష్ణు, మారతి, తమన్, సురేందర్‌రెడ్డి, అనిల్ సుంకర, బీవీఎస్ రవి, వక్కంతం వంశీ, తదితరులు చిరుకి శుభాకాంక్షలు తెలిపారు.




# శంకర్ జెంటిల్‌మెన్‌కు సీక్వెల్

## - సంగీత దర్శకుడిగా కీరవాణి ఎంపిక




శంకర్ హిట్ సినిమా 'జెంటిల్మెన్' కి సీక్వెల్ గా' జెంటిల్మెన్ -2' ప్రారంభమైంది. ఈ సీక్వెల్ కి గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా...'జెంటిల్మెన్' నిర్మాత కె.టి .కుంజుమోన్ నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా తెలుగు దిగ్గజం కీరవాణిని తీసుకున్నారు. జెంటిల్మెన్ కి రెహమాన్ బాణీలు అందించగా..సీక్వెల్ బాధ్యతలు కీరవాణికి అప్పగించారు. రెహమాన్ వివిధ కారణాలతో ఈ సినిమాకు సంగీతం అందించలేనని చెప్పడంతో కీరవాణికి అప్పగించారు. రహ్మాన్ తిరస్కరనతో 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలో నాటు నాటు పాటకు గాను ఆస్కార్ అవార్డు వరించిన కీరవాణిని ఎంచుకున్నారు. తన సినిమాకి ఆస్కార్ రేంజ్ కంపోజర్ కావాలని కీరవాణిని దించారని టాక్. రెహమాన్ కి పోటీగా కీరవాణిని తెరపైకి తెచ్చినట్లు కోలీవుడ్ లో గుస గుస వినిపిస్తుంది. పైగా జెంటిల్మెన్ -2 లాచింగ్ రోజున కీరవాణిని సాలువా..పూల మాలతో చిత్ర బృందం తరుపున సన్మానించారు. ఓ తమిళ వేదికపై తెలుగు సంగీత దర్శకుడికి ఇలాంటి గౌరవం దక్కడం పెద్ద విషయమే. సాధారణంగా తమిళ వేదికలపై తెలుగు వారికి ఇలాంటి గౌరవాలు చాలా అరుదు. కొన్ని రకాల కారణాలు అందుకు అడ్డంకిగా కనిపిస్తాయి. కానీ తమిళ నిర్మాత అయిన కుంజుమోన్ అలాంటి వాటిని పక్కనబెట్టి కీరవాణిని సత్కరించడం నిర్మాతలందరి గౌరవాన్ని పెంచినట్లు అయింది.

# నాగచైతన్య సరసన కీర్తి



## - మంచి జోష్‌లో ఉన్న ప్రభాస్ ఫ్యాన్స్

కీర్తి సురేష్ ఇప్పుడున్న నటీమణుల్లో బిజీగా వున్న నటీ. తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో వరసగా సినిమాలు చేసుకుంటూ దక్షిణాదిలో అటు ఇటు పరిగెడుతూ బిజీ బిజీగా వుండే కీర్తి ఇప్పుడు ఇంకో తెలుగు సినిమా ఒప్పుకున్నట్టుగా తెలుస్తోంది. దర్శకుడు చందు మొండేటి , అక్కినేని నాగ నాగచైతన్య తో ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. గీత ఆర్ట్స్, బన్నీ వాసు దీనికి నిర్మాత. ఈ సినిమా కోసం టీము ఆల్రెడీ శ్రీకాకుళం వెళ్లి అక్కడ చేపలు పట్టే వాళ్ళతో ఒకటి రెండు రోజులు ఉండి వాళ్ళ స్థితిగతులు తెలుసుకొని వచ్చారు. ఇందులో నాగ చైతన్య ఒక ఫిషర్ మాన్ పాత్ర వేస్తున్న సంగతి తెలిసిందే. అందుకోసమని అతను నిజ జీవితంలో వాళ్ళు ఎలా వుంటారు, ఎలా జీవిస్తారు, వాళ్ళు సముద్రంలోకి వెళ్లే విధానం అన్నీ తెలుసుకొని ఆ పాత్రని ఆకళింపు చేసుకొని నటించాలని అనుకుంటున్నాడు. ఇందుకోసం దర్శకుడు చందు, నాగ చైతన్య కలిసి చాలా వర్క్ చేస్తున్న సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమా కథా నేపధ్యం కూడా నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా తీస్తున్నవి అని దర్శకుడు చందు చెప్పాడు. ఈ సినిమా కొన్ని రోజుల్లో షూటింగ్ మొదలెడతారని తెలిసింది. అయితే ఈ సినిమాలో కథానాయకురాలిగా ఇద్దరినీ చివరికి ఎంపిక చేసుకున్నారు, అందులో ఒకరు సాయి పల్లవి, రెండో ఆమె కీర్తి సురేష్. ఇప్పుడు టీము కీర్తి సురేష్ ని కథానాయకురాలిగా తీసుకున్నట్టుగా తెలిసింది. సాయి పల్లవి ఇంతకు ముందు నాగ చైతన్యతో 'లవ్ స్టోరీ' అనే సినిమా చేసింది. ఇప్పుడు కీర్తి సురేష్, నాగ చైతన్య పక్కన అతని ప్రియురాలిగా నటిస్తోంది అని తెలుస్తోంది.

# ఆశిష్ రెడ్డి వరుస సినిమాలు

అగ్ర నిర్మాత దిల్ రాజు తమ్ముడు వారసుడిగా అశిష్ రెడ్డి 'రౌడీబోయ్స్' తో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే యంగ్ హీరో మంచి విజయం అందుకున్నాడు. ఇండస్ట్రీకి పనికొచ్చే కుర్రాడే అని నిరూపించుకున్నాడు. మొదటి సినిమా అయినా అనుభవం గల నటుడిలా కెమెరా ముందు పెర్ఫార్మ్ చేసాడు. అశిష్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో తొలి సినిమాతోనే మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. కుర్రాడి కి పరిశ్రమలో మంచి భవిష్యత్ ఉందని ప్రశంసలందుకున్నాడు. ఇలా ఇన్ని ప్రశంసల వెనుక దిల్ రాజు కీ రోల్ పోషించారు అన్నది వాస్తవం. నిర్మాత అయిన దిల్ రాజు విషయాన్ని జడ్డ్ చేయడంలో ఆయన వెరీ స్పెషల్. పసిగట్టి పనివంతుల్ని వెతికి పట్టుకోవడంలో ఆయన దిట్ట. అలాంటిది తనయుడు విషయంలో ఇంకెంత కేర్ ఫుల్ గా ఉంటారో? చెప్పాల్సిన పనిలేదు. ఇలా అన్ని రకాలుగా అశిష్ కి ముందు నుంచి మంచి బ్యాకప్ ఉంది.

ప్రస్తుతం 'సెల్ఫిష్' అనే కొత్త సినిమా చేస్తున్నాడు. ఇది యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. కాశీ విశాల్ అనే కొత్త కుర్రాడు దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే షూటింగ్ నెమ్మదిగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అషిశ్ కొత్త చిత్రం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈసినిమా కూడా సెల్ఫిష్ తరహాలోనే దిల్ రాజు బ్యానర్లోనే నిర్మాణం జరుగుతోంది. అయితే సెల్ఫిష్ రిలీజ్ కాకుండానే రాజు కొత్త సినిమా ప్రారంభించడం ఏంటి? అని ఓ డిస్కషన్ సాగుతోంది. సెల్ఫిష్ ఆలస్యానికి కారణాలు ఏంటి? అన్నది తెలియదు గానీ...ఈ రెండు చిత్రాలు మాత్రం ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా రాజుబిజినెస్ స్టాటజ్రీ కనిపిస్తోందంటున్నారు. ఇదే ఏడాది రెండు సినిమాలు ఒకదాని వెంట ఒకటి రిలీజ్ చేయాలని భావిస్తున్నారుట. 'సెల్ఫిష్' ముందు రిలీజ్ అవుతుందా? కొత్త సినిమా రిలీజ్ అవుతుందా? అన్నది చూడాలి.

# కెమెరా ముందుకు వచ్చిన మంచు మనోజ్

## - వాట్ ది ఫిష్ సినిమాకు శ్రీకారం




అప్పుడెప్పుడో ఆరేళ్ల క్రితం 'ఒక్కడు మిగిలాడు' అనే సినిమాలో హీరోగా కనిపించాడు మంచు మనోజ్. ఆ తర్వాత రెండు సినిమాల్లో అతిథి పాత్రల్లో మెరిసాడు. మళ్లీ ఇప్పటివరకు తెరపై కనిపించలేదు. మధ్యలో 'అహం బ్రహ్మాస్మి' అనే పాన్ ఇండియా సినిమాతో రాబోతున్నట్లు ఓ పోస్టర్‌ను కూడా వదిలాడు. కానీ ఆదిలోనే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇక ఐదేళ్ళుగా మంచు మనోజ్ సినిమాలకు దూరంగా ఉంటున్నాడు. దాంతో మనోజ్ సినిమాలు మానేశాడు అనే అనుకున్న టైమ్‌లో 'వాట్ ది ఫిష్' అంటూ నాలుగు నెలల క్రితం కొత్త సినిమాను ప్రకటించాడు. టైటిల్‌తోనే సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆ వెంటనే రిలీజైన ప్రీ లుక్ పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌లు ఊహించని రేంజ్‌లో జనాలను ఆకట్టుకున్నాయి.తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఎన్నో ఏళ్ల తర్వాత కెమెరా ముందుకు వచ్చిన మనోజ్.. కెమెరాకు దండం పెడుతున్న ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు. అమ్మ లాంటి సినిమా దగ్గరకు మళ్లీ వచ్చాను. లవ్ యూ ఆల్ అంటూ ట్వీట్ చేశాడు ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వరుణ్ కోరుకుండ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమాలో మనోజ్ గుడ్ అండ్ బ్యాడ్ వేరియేషన్స్‌లో కనిపించనున్నాడు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వీలైనంత త్వరగా షూటింగ్‌ను ఫినిష్ చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక దీనితో పాటు మంచు మనోజ్ ఎల్‌ఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ సినిమా చేస్తున్నాడు. భాస్కర్ బంటుపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

# సలార్ రికార్డ్ బద్దలు కొట్టడం ఖాయం

## - మంచి జోష్‌లో ఉన్న ప్రభాస్ ఫ్యాన్స్

సలార్‌పై భారీ అంచనాల్లో ఉన్న ప్రభాస్ ఫ్యాన్స్ పక్కా రికార్డులు కొల్లగొడుందని దీమాగా ఉన్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్‌కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. ప్రభాస్ ఫ్యాన్స్ కు ఆదిపురుష్ చేసిన గాయానికి అసలు సిసలైన మందు సలారే అని ఫ్యాన్స్ బల్ల గుద్ది చెబుతున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న సలార్ సినిమా ఫస్ట్ పార్ట్ సెప్టెంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. సలార్ సినిమాను ఇంగ్లీష్ భాషలోనూ రిలీజ్ చేసేలా గట్టి ప్రయత్నాలే చేస్తుందట హోంబలే సంస్థ. అంతేకాకుండా విదేశాల్లో పెద్ద ఎత్తున ఈ సినిమా రిలీజ్‌ను ప్లాన్ చేస్తున్నారట. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రస్తుతం ప్యాచ్ వర్క్‌ను పూర్తి చేసుకుంటుంది. బి÷-గగెస్ట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ప్రభాస్ కు జోడీగా శృతిహాసన్ నటిస్తుంది. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. కోడికూత వినకముందే టీజర్ రూపంలో సలార్ ఊచకోతను చూపించి ప్రభాస్ అభిమానులను ఆనందపు అంచుల్లో నిలబెట్టాడు ప్రశాంత్ నీల్. జురాసిక్ పార్కులో డైనోసర్ ముందు ఏదైనా దిగదుడుపే అన్న రేంజ్‌లో ప్రభాస్‌కు ఎలివేషన్ ఇవ్వడం వేరే లెవల్. ఒక్క టీజర్‌తో యావత్ సినీ అభిమానుల్లో తిరుగులేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక వచ్చే నెలలో ట్రైలర్ కూడా రిలీజ్ కాబోతుందని అప్పుడే ప్రకటన కూడా ఇచ్చేశారు.ఇదిలా ఉంటే తాజాగా యూఎస్ఏలో ఈ సినిమా బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. టిక్కెట్‌లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. సలార్ తొలిరోజు ఊహించని రేంజ్‌లో యూఎస్ బాక్సాఫీస్ దగ్గర నెంబర్స్ క్రియేట్ చేసేలా కనిపిస్తుంది. అంతేకాకుండా ఎప్పుడూ లెనంత ఎక్కువ థియేటర్‌లో సలార్ రిలీజ్ కాబోతుంది. బయటకు వినిపించట్లేదు కానీ ఓ రేంజ్‌లో ఈ సినిమాకు బిజినెస్ జరుగుతుందని తెలుస్తుంది. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోన్రే సలార్ బిజినెస్ లెక్కలు రెండొందల కోట్లు దాటుతున్నాయని ఇన్ సైడ్ టాక్.







# 'బేబి' నుంచి వైష్ణవి సెలబ్రేషన్ డాన్స్ వీడియో!

ఈ మధ్య కాలంలో అనూహ్యమైన రెస్పాన్స్ ను .. వసూళ్లను చూసిన సినిమాలలో 'బేబి' ఒకటిగా నిలిచింది. యూత్ కి ఎక్కువగా కనెక్ట్ అయిన కథగా .. కదిలించిన సినిమాగా 'బేబి' గురించి చెప్పుకోవచ్చు. ఈ సినిమాతోనే వైష్ణవి చైతన్య హీరోయిన్ గా పరిచయమైంది. ఈ సినిమాలో ఆమె రెండు విభిన్నమైన కోణాలు కలిగిన పాత్రలో మెప్పించింది.డీ గ్లామర్ పాత్రగా ఆమె ఉన్నప్పుడు, గణేశ్ ఉత్సవం సందర్భంగా ఆమె అక్కడ మాస్ డాన్స్ చేస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే 'దసరా' సినిమాలో కీర్తి సురేశ్ చేసిన డాన్స్ లాంటిది. ఎలాంటి పాట లేకుండా ఒక మ్యూజిక్ లెంగ్త్ లో డాన్స్ సాగుతుంది. వైష్ణవి మంచి డాన్సర్ అనే విషయం ఈ డాన్స్ తోనే ఆడియన్స్ కి అర్థమైపోతుంది. వైష్ణవి చేసిన ఆ డాన్స్ ను కొంతసేపటి క్రితం ఈ సినిమా టీమ్ రిలీజ్ చేసింది. సినిమాలో వైష్ణవి డాన్స్ ను .. ఆ మ్యూజికల్ బీట్ ను ఎంజాయ్ చేసిన వారికి ఇది మరో అవకాశం. ఇక ఈ సినిమా ఈ నెల 25వ తేదీన 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది. ఓటీటీ ఫ్లాట్ ఫామ్ మీద కూడా ఈ సినిమాకి భారీ రెస్పాన్స్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# హైదరాబాద్ కెమికల్స్ ల్యాండ్ కబ్జా

- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో కబ్జాలు
- స్థానికులు ఎమ్మార్వో గౌతమ్ కుమార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- కార్పొరేటర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన ఆగని కబ్జాలు
- కబ్జా స్థలంలో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు
- మామూళ్లతో అటువైపు చూడని రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు





**నాచారం (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళు ముందుగానే సంబంధిత అధికారులను కలుసుకొని వాళ్లకు కావలసినది ఇచ్చి వేయడంతో ఇక అవినీతి అక్రమాలను రెచ్చిపోయి చేస్తున్నారు. ఈ విషయం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ముందే తెలుసు కాబట్టి ఎన్ని ఫిర్యాదులు వచ్చిన, పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం ఉండడంతో వాళ్ల ఆశీర్వాదంతో అవినీతి అక్రమాలు జోరందుకున్నాయి. నాచారం దుర్గా నగర్ లో హైదరాబాద్ కెమికల్ ఫ్యాక్టరీకి సంబంధించినటువంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములు గత కొన్ని సంవత్సరాల తరబడి అన్యక్రాంతమవుతున్నాయి. దుర్గా నగర్ లో స్థానికంగా ఉన్నటువంటి కొందరు వ్యక్తులు ఈ భూకబ్జాకు పాల్పడుతున్నారు. ఇక్కడ ఉన్నటువంటి వ్యక్తులు ఒకరు బీఆర్ఎస్ పార్టీలో ఉంటారు, ఒకరు కాంగ్రెస్ పార్టీలో ఉంటారు వీళ్ళు ఇక్కడ ఎవ్వరికీ తోచినంత వాళ్లు స్థలాలు అమ్ముకుంటు పోతున్నారు. ఇక్కడ వీళ్ళు చెప్పిందే వేదం ఈ భూములను పట్టపగలే ప్లాట్లు చేసి మరి లక్షలలో బయటి వ్యక్తులకు అమ్ముకోవడం జరుగుతుంది. హైదరాబాద్ నడిబొడ్డున కొన్ని కోట్లకి విలువ చేసే భూములు కబ్జాకు గురవుతుంటే గాఢమైన మొద్దు నిద్రలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారా.? లేక ఈ కబ్జాలన్నీ అధికారులకు తెలిసే జరుగుతున్నాయా.? అధికారుల కనుసన్నంలోనే ఇక్కడ భూకబ్జాలు జరుగుతున్నాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఉప్పల్ రెవిన్యూ, కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతానికి దుర్గా నగర్ లో కాంగ్రెస్ పార్టీ పదవి ఉన్నటువంటి ఓ వ్యక్తి ఈ కబ్జాలకు పాల్పడుతున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో కొంత మంది పెద్ద మనుషులు తన వెనకాల ఉన్నారనే ధైర్యంతో ఇక్కడ భూ కబ్జాలకు పాల్పడుతున్నాడు ఆ పెద్ద మనుషులు కూడా కబ్జాలకు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ వాళ్లు తప్పు చేస్తే ప్రశ్నించవలసిన ప్రతిపక్ష పార్టీ వాళ్లే తప్పు చేస్తే ఎలా అని ప్రజలు వాపోతున్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై హైదరాబాద్ కెమికల్స్ స్థలం కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి ఈ కబ్జా నుండి కోట్ల విలువ చేసే స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజలు మెచ్చిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

- వెంపటి విజయ్ కుమార్ - 24 గంటలు ప్రజాసేవకె అంకితం
- ప్రజలకు నేనున్న అనే ధైర్యం ఇస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**తాడేపల్లిగూడెం (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎడిటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రజలే తన కుటుంబం గా భావించి బియ్యపు మధుసూదన్ రెడ్డి అమోఘమైన సేవ చేస్తున్నారన్నారు. అదే విధంగా నవరత్నాలు, గడపగడపకు వైయస్సార్ వంటి మహత్తర పథకాలను ప్రతి కుటుంబానికి అందే విధంగా 24 గంటలు ప్రజల సేవలో మధుసూదన్ రెడ్డి సేవలు అందించడంపై నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. ప్రజలకు ఏమైనా సమస్య వస్తే నేను ఉన్నాను అనే ధైర్యం ఇస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకు ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో ఉందన్నారు. ప్రజలే తన ఊపిరిగా బతుకుతున్న ఎమ్మెల్యే భవిష్యత్తులో మంత్రి కావాలని వెంపటి విజయ్ కుమార్ అన్నారు.

# రెండు నోటీసులతో సెటిల్మెంట్లు

- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సికింద్రాబాద్ సర్కిల్ అధికారులు
- బయటపడుతున్న మాజీ ఏసిపి ముంతాజ్ బేగం అవినీతి, అక్రమాలు
- క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని చైన్ మెన్ లు
- సికింద్రాబాద్ కార్యాలయానికే పరిమితమైన న్యాక్ ఇంజనీర్లు



**అడ్డగుట్ట (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానిక కార్పొరేటర్ లను అక్రమ నిర్మాణదారులు ముందుగానే సంప్రదించి వారి సహాయ సహకారాలతో వాళ్లకు చెప్పి అక్రమ నిర్మాణాలను చేయడం పరిపాటిగా మారింది. అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని పక్కింటి నెంబర్ 10-5-20 వద్ద స్టిల్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని ఎలాంటి సెట్ బ్యాగులు లేకుండా 5 అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతున్నదని స్థానికులు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి( మాజీ ఏసిపి ముంతాజ్ బేగం) కి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. కేవలం రెండు నోటీసులు జారీ చేసి సెటిల్మెంట్ చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి ఎవరైనా ప్రశ్నిస్తే రాజకీయ నాయకుల పేరు చెబుతూ అధికారులను కూడా బెదిరించడం ఇక్కడ పరిపాటిగా మారింది. వాస్తవానికి స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకొని చాలామంది అక్రమ నిర్మాణాలను చేసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని 5 లేదా 6 అంతస్తులు నిర్మాణం చేస్తూ స్థానిక కార్పొరేటర్లకు మామూళ్లు పంచుతూ ఎమ్మెల్యే పేరును వాడుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాలపై వాళ్లకు కావలసింది ముందుగానే తీసుకొని ఎవరైనా వస్తే ఎమ్మెల్యే పేరు చెప్పండి అంటూ అక్రమ నిర్మాణదారులకు సూచనలు సలహాలు ఇవ్వడం అడ్డగుట్ట, సీతాఫలమండి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. “సొమ్ము ఒకడిది, సోకు ఒకడిది” అనే చందసంగ మామూళ్లు కార్పొరేటర్లకు చెడ్డపేరుకు ఎమ్మెల్యేకు అన్నట్లుగా కొందరు ఇక్కడ వ్యవహరించడం సరైనది కాదని కార్పొరేటర్ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని దీనిపై అధికారులు ఉపేక్షించవద్దని స్థానిక నాయకులు సూచిస్తున్నారు. ఇక అడ్డగుట్ట డివిజన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సిబ్బంది వచ్చి నోటీసు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకోవడం తప్ప కూల్చివేతలు చేయడం లేదని దీనితో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కాస్త అధికారుల జేబులోకి వెళుతుందని ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రెండు నోటీసులు జారీ చేసి అక్రమ నిర్మాణాలు కూల్చకుండా చోద్యం చూస్తున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారంలోకి రాగానే కుల గణన

- రాష్ట్రంలో రైతు రుణాలను మాఫీ చేస్తాం
- మహిళలకు నెలకు 1500 ఇస్తాం
- 500కే సిలిండర్ అందచేస్తాం
- మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ఖర్గే వాగ్దానాలు






**భోపాల్,(ప్రశ్న న్యూస్):** మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత కుల జనగణనను కాంగ్రెస్ నిర్వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. మంగళవారం బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని సాగర్‌లో ఒక బహిరంగ సభనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిఫార్సు మేరకు మంజూరైన బుందేల్‌ఖండ్ ప్యాకేజ్‌ని రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేయలేదని ఆరోపించారు. హింసాకాండతో తల్లడిల్లిన మణిపూర్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఖర్గే ఆరోపించారు. ఈ నెల మొదట్లో రూ. 100 కోట్ల వ్యయంతో షెడ్యూల్డు కులాల ఆరాధనీయుడు సంత్ రవిదాస్ స్మారకం, ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసిన విషయాన్ని ఖర్గే ప్రస్తావిస్తూ సాగర్‌లో సంత్ రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేసిన మోడీ ఢిల్లీలో సంత్ రవిదాస్ ఆలయాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలోనే సంత్ రవిదాస్ పేరును ప్రధాని మోడీ గుర్తు చేసుకుంటారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ లో అధికారంలోకి రాగానే కుల గణన చేపడతామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వాగ్దానం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని రైతుల రుణాలను మాఫీ చేస్తాం. రూ. 500కే ఎల్‌పీజీ సిలెండర్ ఇస్తాం. మహిళలకు నెలకు రూ. 1,500 ఆర్థిక సాయం అందిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలు చేస్తాం. 100 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తాం. ముఖ్యంగా రాష్ట్రంలో కులగణన చేపడతాం.

ప్రస్తుతం మా వర్కింగ్ కమిటీలో 6 మంది బీసీలు ఉన్నారని ఖర్గే తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ప్రస్తుత ప్రభుత్వం అక్రమంగా అధికారంలోకి వచ్చిందని ఖర్గే విమర్శించారు. బీజేపీ మా ఎమ్మెల్యేలను దొంగిలించారు. పైకి మాత్రం సొంత సిద్ధాంతాల మీద ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెబుతుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏళ్లలో ఏం చేసిందని నిలదీస్తుంటారు. మేము రాజ్యాంగాన్ని రక్షించాం అని ఖర్గే చెప్పారు. పరోక్షంగా మోదీని ప్రస్తావిస్తూ, ఆయన ఎలా ప్రధాని అయ్యారని ప్రశ్నించారు. ఈడీని చూపించి ప్రభుత్వాలు ఏర్పాటు చేశారని, కర్ణాటక, మణిపూర్‌లలో కూడా జరిగింది అదేనని అన్నారు. ఎక్కడ అధికారం కోల్పోతే అక్కడ ఇలాంటి పనులే చేసి వాళ్లు అధికారంలోకి వస్తుంటారని విమర్శించారు. కొందరు వ్యక్తులు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారని, కానీ అది సాధ్యం కాదని ఖర్గే అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు 140 కోట్ల మంది కంకణబద్ధులై ఉన్నారని చెప్పారు. హింసతో అట్టుకుడుకుతున్న మణిపూర్‌కు మోదీ చేసిందేమీ లేదని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో దళితుల జనాభా 1.13 కోట్లుగా ఉంది. ఈశాన్య మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌లో ఎస్‌సీలకు 6 అసెంబ్లీ సీట్లు రిజర్వ్ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 5 సీట్లు, కాంగ్రెస్ ఒక సీటు గెలుచుకుంది. మొత్తంగా 26 అసెంబ్లీ సీట్లు ఈ ప్రాంతంలో ఉండగా, గత ఎన్నికల్లో బీజేపీ 15, కాంగ్రెస్ 9, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలు చెరో సీటు గెలుచుకున్నాయి. కాగా, ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

# భారీ అక్రమ షెడ్ నిర్మాణం

- బోడుప్పల్ కి చెందిన అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి గా ప్రచారం
- అధికారుల అవినీతితోనే అక్రమ షెడ్ల నిర్మాణాలు
- మున్సిపల్ అధికారులకు కాసుల పంటగా మారిన అక్రమ షెడ్ నిర్మాణాలు



కాప్రా (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు భారీగా పెరిగాయి. ప్రజా ప్రతినిధులు దగ్గరుండి మరి అక్రమాలు చేయించిన సంఘటన కోకొలలు. మేం ప్రజా ప్రతినిధులం మాకేం అడ్డు నియమ నిబంధనలు మాకు జాంతానై అన్నట్లుగా మారింది పరిస్థితి.కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ నుండి చెంగిచెర్ల వెళ్లే ప్రధాన రహదారి పక్కన మై విలాస్ ఎదురుగా భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుందని అధికారులకు తెలిపిన చర్యలు తీసుకోలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన ఒక అధికార పార్టీ నాయకుడి ది అంటూ అధికారులు బహిరంగంగా తెలపడం మిస్ మయాన్ని కలిగిస్తుంది. ప్రజా ప్రతినిధి అయితే నియమ నిబంధనలు వర్తించవా.? అవినీతి అక్రమాలకు పాల్పడవచ్చా.? అధికారులు చర్యలు తీసుకోరా అలాంటప్పుడు ప్రభుత్వ నియమా నిబంధనలు ఎందుకు కేవలం ప్రజల కోసమేనా ఇదే నా మున్సిపల్ చట్టంలో ఉంది మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలపాలి.మున్సిపల్ కమిషనర్ కి ఇంత భారీ ఎత్తున అక్రమ షెడ్ నిర్మానిస్తుంటే కానరాదా.? మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న ప్రజాప్రతినిధులు అయినా మన అధికారులు కానీ మంత్రులు కానీ చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా మారింది. నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్లకు కుదువే లేదు అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు చైర్మన్ కమిషనర్ కలిసి అవినీతికి పాల్పడుతూ భారీగా అక్రమ చెట్లు నిర్మాణం చేయిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఒక అధికారి కూడా పట్టించుకోకపోవడం చూస్తుంటే అధికారులు ఎంత భారీ స్థాయిలో లంచాలు తిన్నారు అర్థం చేసుకోవచ్చు. కొంతమంది గల్లీ నాయకులూ కూడా అక్రమ షెడ్ల నిర్మాణం చేస్తూ ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకుంటున్నారు. అయినా ప్రజాప్రతినిధులకు భయం లేదు మాపై చర్యలు తీసుకునే దమ్ము ఇటు అధికారులకు ఎవరికీ లేదు అన్నట్లుగా నియమ నిబంధనలు వాళ్ళ జేబులో చిట్టీలుగా వాడుకుంటున్నారు ఇప్పటివరకు ఏ ప్రభుత్వంలో చేయలేనంత అవినీతి అక్రమాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో